జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 12 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 65 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:38 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## నేడు భారత్ -పాకిస్తాన్ తొలి సమావేశం

భారత్ -పాక్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రేపు జరగ నున్న ఇరుదేశాల తొలి సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం సరిహద్దుల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొ న్నప్పటికీ, ఇరు దేశాల మధ్య జరగనున్న తొలి శాంతి చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మధ్యాహ్నం 12 గంటలకు ఇరు

మిగతా1 2లో..

## ఐరాసలో పాక్‌ను ఎండగట్టనున్న భారత్

### పాక్ పై పక్కా ఆధారాలతో ఐరాస ముందుకు..

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ప్రపంచం ముందు మరోసారి ఎండగట్టేందుకు భారత్ సిద్ధమైంది. ముఖ్యంగా కశ్మీర్‌లో హింసకు పాల్పడుతున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'

మిగతా 2లో..

# పీఓకే భారత్‌లో భాగమే..

- పీవోకే తిరిగి ఇస్తేనే చర్చలు!
- ఉగ్రస్థావరాలు నేలమట్టం చేశాం
- భారత సైనిక లక్ష్యం నెరవేరింది
- పాక్ గడ్డపై దాడి చేసి సక్సెస్ అయ్యాం
- ఆపరేషన్ సింధూర్ ముగియలేదు
- మధ్యవర్తిత్వం అవసరం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం



ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశం సైనిక, రాజకీయ, మానసిక లక్ష్యాలను విజయవంతంగా సాధించిందని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా జరిగిన ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో శత్రుత్వం విషయంలో వ్యూహాత్మక మార్పును సూచిస్తుందని అధికారులు ఏఎన్ఐకి తెలిపారు. కాశ్మీర్ అంశంపై మాకు ఎవరూ మధ్యవర్తి అవసరం లేదని, అది భారత్‌లో భాగమేనని ప్రధాని మోదీ కుండబద్ధలుకొట్టారు. పాకిస్తాన్, పీఓకేలోని బహావల్‌పూర్, మురిద్కే, ముజఫరాబాద్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులతో భారత సైనిక లక్ష్యం నెరవేరింది. "మేం వారిని మట్టిలో కలిపేశాం. బహావల్‌పూర్, మురిద్కే, ముజఫరాబాద్ ఉగ్రస్థావరాలు నేలమట్టం చేసి, మట్టిలో కలిపేశామని' ప్రధాని నరేంద్ర మోదీ అన్నట్లు సమాచారం. బలమైన దౌత్య చర్యలో భాగంగా 1960 సింధు జలాల ఒప్పందాన్ని సరిహద్దులు దాటిన ఉగ్రవాదం అనే అంశంతో లింక్ పెట్టారు. సరిహద్దు దాటి వచ్చే ఉగ్రదాడులు చేస్తుంటే చూస్తూ కూర్చోకుండా.. ఉగ్రవాద దాడులు ఆగే వరకు ఒప్పందాన్ని సస్పెండ్ చేయాలని భారతదేశం నిర్ణయించింది. పాకిస్తాన్‌కు స్పష్టమైన మానసిక సందేశంఇచ్చినట్లు పేర్కొంది. "మేం పాక్ భూభాగంలోకి ప్రవేశించి మరీ, వారిని ఢీకొట్టాం. వారి గడ్డమీద దాడి చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడుల అనంతరం

**ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులు చేపడితే మాత్రం భారతదేశం అదే స్థాయిలో ప్రతిదాడి చేస్తామని ప్రకటించారు. కశ్మీర్ విషయంలో భారతదేశ విధానం ఎప్పటికీ మారదని తెలిపారు. పాకిస్థాన్ పీఓకేతోపాటు ఉగ్రవాదులను భారతదేశానికి అప్పగించాలని ప్రధాని మోదీ డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇది తప్ప పాకిస్థాన్‌తో మాట్లాడడానికి ఏమీ లేదు అని భారత ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ అంశంలో ఏ దేశం కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ కుండబద్దలు కొట్టింది.**

## భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రయోగించాయి

- 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి



భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ దాడుల్లో బలగాలు తమ టార్గెట్స్‌ను ఏ తప్పిదం లేకుండా ఛేదించాయి. అది కూడా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో దాడులు జరిపి 9 ఉగ్రవాద స్థావరాలను తునా తునకలు చేశాయి. ఈ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత 9 ఉగ్రవాద కేంద్రాలపై జరిపిన దాడి విజయవంతంగా పూర్తి కావడంతో ఆపరేషన్ సిందూర్ లో భారత బలగాలు ఏ ఆయుధాలను, ఏ క్షిపణులను వాడారు, ఏ టెక్నాలజీ వినియోగించారని చర్చ జరుగుతోంది. భారత్, పాక్ దేశాలు కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత ఓ సంచలన నివేదిక వెలుగుచూసింది. ఆపరేషన్ సిందూర్ లో భారత బలగాలు

- ఉగ్రవాదుల ఏరివేతకే ఆపరేషన్ సిందూర్
- 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా భారత్ దాడి
- సంపూర్ణంగా నేలమట్టం చేసి మట్టిలో కలిపేశాం
- పుల్వామా ఉగ్రవాదులు హతమయ్యారు
- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తాం..
- 100 మంది ఉగ్రవాదులు హతం
- కరాచీ పోర్టుపై దాడికి సిద్ధం..
- భారత నేవీ వైస్ అడ్మిరల్ ప్రమోద్

## కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు

ఉగ్రవాదుల స్థావరాలను, శిక్షణా శిబిరాలను నాశనం చేయాలన్న స్పష్టమైన సైనిక లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించామని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేసి విధ్వంసం చేశాం.



## కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

- ఇరు దేశాలతో కలిసి పనిచేస్తా
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

భారత్, పాకిస్థాన్ మధ్య సంచలన రీతిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించిన 16 గంటల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తానని ముందు కొచ్చారు. 'సమస్యాత్మకమైన' కశ్మీర్ వివాదానికి పరిష్కారం కనుగొనేందుకు

## ఘనంగా మురళి నాయక్ అంత్యక్రియలు



అమరవీరుడు మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివ్వరం ఉదయం పూర్తయ్యాయి,సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లి తండాలో ప్రభుత్వ అధికారుల వాంఛనాలతో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.మురళీనాయక్ కుటుంబా నికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.



## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

### టాప్ 10 ర్యాంకుల్లో అబ్బాయిలే

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం (మే 11న) విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొత్తం 2,20,326 మంది రిజిస్టర్ చేసుకోగా 2,07,190 మంది హాజరు కాగా.. 1,51,779 మంది క్వాలిఫై అయ్యారు. అమ్మాయిలు 73.88 శాతం, అబ్బాయిలు 72.79 శాతం క్వాలిఫై కాగా, ఓవరాల్ ఉత్తీర్ణత శాతం 73.26 శాతం నమోదైంది. ఇంజినీరింగ్ విభాగంలో టాప్ 10 ర్యాంకులు అబ్బాయిలే సొంతం చేసుకున్నారు. అయితే ఏపీకి చెందిన విద్యార్థి టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు. టాప్ 3 ర్యాంకులూ ఏపీ విద్యార్థులను వరించాయి. ఏపీలోని పార్వతీపురం మన్యం

## బట్టలిప్పి గుంజీలు తీయిస్తా

- రేవంత్‌ను విమర్శిస్తే ఊరుకోబోం
- ఈటలవి నల్లికుట్ల రాజకీయాలు
- ఈటలపై జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరోసారి ఇటువంటి 'లూజ్ కామెంట్స్' చేస్తే సహించేది లేదని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఈ ఈటల పాగల్ గాడు అయ్యిండు... అన్నీ బేవకూఫ్



## అఖిలపక్ష సమావేశం, పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి

### సీజ్‌ఫైర్‌పై మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్– పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గురించి వివరణాత్మక చర్చల కోసం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ కోరింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు

## మే 15నుండి కాళేశ్వరం త్రివేణి సరస్వతి పుష్కరాలు

కాళేశ్వరం త్రివేణి సరస్వతి పుష్కరాలు మే 15 - మే 26, 2025 తేదీన జరుగబోతున్నాయి.ప్రతి 12 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా పుష్కర మహోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానానికి, ఆధ్యాత్మిక ఆరాధనలకు వచ్చే లక్షలాది భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్ని వసతులను ఏర్పాటు చేసింది..ఈ పుష్కరాల్లో ప్రతిరోజూ సరస్వతీ హెూమం, రుద్ర హెూమం మరియు ప్రత్యేక పూజలు %-% ప్రముఖ పీఠాధిపతుల సమక్షంలో జరగబోయే ఈ చారిత్రక మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుకుంటున్నాన మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## ముద్దుగుమ్మల కోసం సిద్ధమైన బుద్ధవనం..

### నేడు నాగార్జునసాగర్‌కు ప్రపంచ సుందరీమణులు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్–2025 పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. అందాల భామలు బృందాలుగా ఏర్పడి తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ ఆలయాలను సందర్శించనున్నారు. రేపు నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శించ నున్నారు. ఈ నెల 15న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రాన్ని, భూదాన్ పోచంపల్లిలోపర్యటిస్తారు. వీరి రాకకోసం పర్యాటకశాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రపంచ సుందరీమణులు నేడు నాగార్జునసాగర్‌కు రానున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలోఆసియా దేశాలకు చెందిన 30 మంది మిస్ వరల్డ్ పోటీ దారులు నాగార్జునసాగర్ విజయవిహార్ అతిథి గృహానికి చేరుకుని ముస్తాబవుతారు. విజయ విహార్ వెనుక భాగాన సాగర తీరాన సుందరీ మణులు మీడియా కోసం గ్రూప్ ఫొటోలు దిగుతారు. విజయ్ విహార్ నుండి ప్రపంచ సుందరీమణులు సాయంత్రం బుద్ధవనానికి చేరుకుంటారు. బుద్ధవనం స్వాగతం తోరణం నుంచి తెలంగాణ

# సంపాదకీయం

## పాక్ మేకపోతు గాంభీర్యం

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు. ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెదలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్దంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్దిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది. హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

## కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

మొదటిపేజీ తరువాయి..

కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అయితే, కశ్మీర్ తమ అంతర్భాగమని, ఈ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము అంగీకరించబోమని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ తాజా ప్రతిపాదనపై భారత ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది."భారత్, పాకిస్థాన్ బలమైన, అచంచలమైన నాయకత్వ పటిమకు నేను గర్విస్తున్నాను. ఎంతో మంది మరణానికి, విధ్వంసానికి దారితీసే ప్రస్తుత దూకుడును ఆపాల్సిన సమయం ఆసన్నమైందని వారు గ్రహించినందుకు వారి బలం, వివేకం, దృఢత్వానికి నా అభినందనలు. లక్షలాది మంది అమాయక ప్రజలు చనిపోయి ఉండేవారు! మీ ధైర్యమైన చర్యలతో మీ వారసత్వం ఎంతగానో పెరిగింది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "ఈ చారిత్రక, వీరోచిత నిర్ణయానికి అమెరికా సహాయపడటం గర్వకారణం. చర్చల్లో లేనప్పటికీ, ఈ రెండు గొప్ప దేశాలతో వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతాను. అదనంగా, 'వేయి సంవత్సరాల' తర్వాత కశ్మీర్‌కు సంబంధించి ఒక పరిష్కారం లభిస్తుందేమో చూడటానికి మీ ఇద్దరితో కలిసి పనిచేస్తాను" అని పేర్కొన్నారు. నిన్న మధ్యాహ్నం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య కొన్ని గంటల క్రితమే తీవ్రస్థాయిలో కాల్పులు జరిగిన నేపథ్యంలో ఈ ప్రకటన ఆశ్చర్యం కలిగించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇరు దేశాలు ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించాయని ట్రంప్ అభినందించారు. కాగా, ఈ పరిణామాలపై ఒక ప్రముఖ అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకుడు మైఖేల్ కుగెల్‌మన్ చేసిన ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. "ట్రంప్ భారత్, పాకిస్థాన్‌ల గురించి మళ్లీ పోస్ట్ చేశారు. ఈసారి కశ్మీర్‌పై 'పరిష్కారం' కోసం వారితో కలిసి పనిచేస్తానని ఆయన అంటున్నారు. వావ్. ఇది ఆయన మొదటి టర్మ్‌లో ఇరుపక్షాలూ కోరుకుంటే కశ్మీర్‌పై మధ్యవర్తిత్వం చేస్తానన్న ఆయన మునుపటి ఆఫర్ల కంటే మరింత ముందుకు వెళుతుంది" అని కుగెల్‌మన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# పీఓకే భారత్‌లో భాగమే..

మొదటిపేజీ తరువాయి..

తలెత్తిన, ప్రస్తుత పరిణామాలపై.. "భారతదేశం స్పష్టమైన సందేశం ఇచ్చింది. అక్కడ ఎవరూ సురక్షితంగా లేరు. ఇది గతం కంటే కొత్త భిన్నమైన పరిస్థితి. టెక్నికల్, మిలిటరీ మధ్య కొంచెం గ్యాప్ కనిపించింది. ఈ విషయంలో భారతదేశానికి, పాకిస్తాన్ మధ్య భారీ వ్యత్యాసం ఉంది. మనతో పోల్చితే వారు అసలు రేసులో లేరని చెప్పవచ్చు. మన సార్వభౌమాధికారిన్ని ప్రశ్నించేలా ప్రవర్తించడం, ఉగ్రదాడి చేయడంతో భారతదేశం తమకు నచ్చిన తీరుగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ దాడులలో ఎక్కువ శాతం డ్రోన్స్, మిస్సైల్స్, ఫైటర్ జెట్లు విఫలమయ్యాయి అని ప్రధాని మోదీ అన్నారని తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోందని ఏఎన్ఐ వర్గాలు పునరుద్ఘాటించాయి. "వారు దాడి చేస్తే, మేం ప్రతిదాడి చేస్తాం. వాళ్లు కాల్పులు జరిపితే, మేం మిస్సైల్స్ తో తగిన రీతిలో బదులిస్తాం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయడం కీలక మలుపు అని త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ చర్చించారు. రెండు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు, విదేశాంగ మంత్రుల మధ్య ఎలాంటి చర్చలు జరగలేదు. సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ మధ్యే చర్చ జరిగిందని ఏఎన్ఐ నివేదించింది. ది న్యూ యార్క్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఫోన్లో మాట్లాడారు. "పాకిస్తాన్ ఏదైనా దాడి చేస్తే, మా రియక్షన్ భయంకరంగా, మరింత బలంగా, విధ్వంసకరంగా ఉంటుందని" చెప్పారని ఏఎన్ఐ వర్గాలు తెలిపాయి. మురిద్కే, బహావల్‌పూర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి తర్వాత భారతదేశం కీలక హెచ్చరికలు పంపింది. భారత్ కేవలం ప్రధాన కార్యాలయాలపై దాడి చేస్తుంది. చిన్న చిన్న ఉగ్ర శిబిరాల జోలికి వెళ్లం. మేం బాధితులను, నేరస్థులను ఒకటి చూడలేమని ప్రపంచానికి భారత్ స్పష్టం చేసిందని అన్నారు. ఇంటెలిజెన్స్ పక్కా సమాచారం, ప్లానింగ్‌తో ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు జరిగాయి. రాహీం యార్ ఖాన్ వైమానిక స్థావరం (పాకిస్తాన్‌లో) రన్‌వే పూర్తిగా నేలమట్టమైందని సమాచారం. చక్లాల్లో ఉన్న పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ బేస్ నూర్ ఖాన్ కూడా తీవ్రంగా దెబ్బతిందని తెలుస్తోంది. కశ్మీర్ భారత్‌కు చెందిన ప్రాంతం. దేశంలోని ఓ భాగం. దానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. మనం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పాక్) ను త్వరలో తిరిగి హస్తగతం చేసుకోవడం తప్ప మాట్లాడటానికి మరేం లేదు. ఒకవేళ పాకిస్తాన్ ఏమైనా చర్చలు జరపాలని భావిస్తే.. అది కేవలం ఉగ్రవాదులను అప్పగించడం అయితే మాట్లాడతాం. ఈ వివాదాలపై మధ్యవర్తిత్వం చేయడానికి భారత్‌కు ఎవరూ అవసరం లేదు" అని కేంద్రం సంకేతాలు ఇచ్చిందని ఏఎన్ఐ నివేదించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, పాకిస్తాన్ మధ్య కశ్మీర్ విషయాన్ని మధ్యవర్తిత్వం చేయాలని సూచించిన తర్వాత మోదీ ప్రభుత్వం నుంచి ఈ మెస్సేజ్ బయటకు వచ్చింది..భారతదేశం, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించి, ప్రకటన చేసిన మరుసటిరోజైన ఆదివారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, %చీూా% అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన అధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శనివారం రెండు దేశాల మధ్య ఏర్పడిన అవగాహన తరువాత పాకిస్తాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని భారతదేశం ఆరోపించింది. కాల్పుల విరమణ ప్రకటన తరువాత చిన్న దాడులు జరిగాయని.. సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చర్చించారు.

# కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు



మొదటిపేజీ తరువాయి..

పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 5 ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసి సంపూర్ణంగా నేలమట్టం చేసి మట్టిలో కలిపేశాం. అందుకు సంబంధించిన ఆధారాలను సైతం తీసుకొస్తామనిలెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, పాకిస్తాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ ఏకే భారతి, మేజర్ జనరల్ ఎస్ఎస్ శార్దా మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేసిన 26 మంది అమాయకులను దారుణంగా హతమార్చిన విధానం మీ అందరికీ తెలుసు. ఆ భయంకరమైన దృశ్యాలను, దేశ ప్రజలు చూసిన కుటుంబాల బాధను, భారత సాయుధ దళాలపై, అమాయక పౌరులపై ఇటీవల అనేక దాడులు జరిగాయి. ఉగ్రదాడులకు పాల్పడినవారిని, అందుకు ప్లాన్ చేసిన వారిని శిక్షించడానికి, ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారిన శిబిరాలు, వారి శిక్షణా కేంద్రాలను నామరూపాలు లేకుండా చేయాలన్న లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించారని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. 9 ఉగ్రవాద శిబిరాలపై జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో %×జ%814 హైజాక్, పుల్వామా ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు యూసుఫ్ అజార్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదాసిర్ అహ్మద్ లాంటి వారు హతమయ్యారు. పాకిస్తాన్ నియంత్రణ రేఖను దాటి కాల్పులు జరిపి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అమాయక పౌరులపై పాక్ ఆర్మీ కాల్పులు జరపడంతో తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లింది. కొన్నిచోట్ల భారత సైన్యం కాల్పులు తిప్పికొట్టింది. మే 7-10 తేదీల మధ్య ఎల్ఓసీ వద్ద భారత సైన్యం జరిపిన కాల్పులు, దాడుల్లో 35 నుంచి 40 మంది పాక్ సైనికులు మరణించారని' డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. భారత బలగాలు పాక్, పీఓకేలోని ఉగ్రవాదులు, వారి స్థావరాలే లక్ష్యంగా దాడలులు జరిపాం, కానీ పాకిస్తాన్ మాత్రం అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడిందని ఐఏఎఫ్ ఎయిర్ మార్షల్ ఏకే భారతి తెలిపారు. ప్రతి దశలోనూ పాక్ ఆటలు కట్టించాం, మేం ప్రతిదాడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రత్యర్థులకు తెలిపేందుకు లాహోర్, గుజ్రవాలాలోని వారి రాడార్ వ్యవస్థపై దాడి చేశామన్నారు.
మే 9 రాత్రి పాకిస్తాన్ సముద్ర సరిహద్దులోకి ప్రవేశించి, దాని సైనిక స్థావరాలను, కరాచీ ఓడరేవు వంటి ప్రధాన స్థావరాలను దాడి చేయడానికి భారత నావికాదళం పూర్తిగా సిద్ధంగా ఉందని నేడు ప్రమోద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల కోసం నేవీ వేచి చూసిందని డిజిఎన్ఓ ప్రమోద్ అన్నారు. భారత నావికాదళానికి చాలా బలం ఉందని, ఇవన్నీ సులభంగా చేయగలదని వైస్ అడ్మిరల్ ప్రమోద్ అన్నారు. అదే సమయంలో, పాకిస్తాన్ ఒక్క తప్పుడు అడుగు వేసినా, మన స్పందన ఎలా ఉంటుందో దానికి తెలుసు' అని డిజిఎన్ఓ ప్రమోద్ హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే నేడు ఆదివారం త్రివిధ దళాలు సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించి పరిస్థితిపై పూర్తి సమాచారం ఇచ్చాయి. ఈ సందర్భంగా నేవీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ నావల్ ఆపరేషన్స్ (%ఙ+చీూ%) వైస్ అడ్మిరల్ %ూ.చీ% ప్రమోద్ ఈ విలేకరుల సమావేశంలో పాల్గొని పలు విషయాలు పంచుకున్నారు. వైస్ అడ్మిరల్ ఎఎన్ ప్రమోద్ మాట్లాడుతూ, 'ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై పిరికితనంతో దాడులు చేసిన తర్వాత, భారత నావికాదళానికి చెందిన క్యారియర్ బ్యా టిల్ గ్రూప్, ఉపరితల దళాలు, జలాంతర్గాములు, విమానయాన ఆస్తులను వెంటనే పూర్తి పోరాట సంసిద్ధతతో సముద్రంలోకి మోహరించామని తెలిపారు. ఉగ్రవాద దాడి జరిగిన 96 గంటల్లోపు అరేబియా సముద్రంలో తాము పాకిస్థాన్ పై దాడికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మా దళాలు ఉత్తర అరేబియా సముద్రంలో మోహరించబడి ఉన్నాయి, మేము టార్గెట్ ఎంచుకున్న సమయంలో సముద్రంలో పాకిస్థాన్ ప్రధాన భూభాగంలోని కరాచీతో సహా ఇతర ఎంపిక చేసిన లక్ష్యాలను ఛేదించగల పూర్తి సంసిద్ధత , సామర్థ్యంతో ఉన్నామని తెలిపారు. భారత నావికాదళ మోహరింపు కారణంగా పాకిస్తాన్ నేవీ, వైమానిక దళాలను డిఫెన్స్ లో ఉంచవలసి వచ్చిందని తెలిపారు. మా ప్రతిస్పందన మొదటి రోజు నుండే సమతుల్యంగా, దూకుడుగా లేకుండా , బాధ్యతాయుతంగా ఉంది. మనం చెప్పుకుంటున్నట్లుగా, పాకిస్తాన్ చేసే ఏదైనా శత్రు చర్యకు నిర్ణయాత్మకంగా స్పందించడానికి భారత నావికాదళం సముద్రంలో మోహరించబడి ఉంటుందని తెలిపారు. సైన్యం తరపున డిజిఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారత సైన్యం పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. వారు డ్రోన్ దాడులు చేసినప్పటికీ, భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. ఈ ప్రతీకార చర్యలో పాకిస్తాన్‌లోని అనేక వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ చర్యలో అతని సైనికులు , అధికారులు 35-40 మంది కూడా మరణించారని తెలిపారు.

## భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రయోగించాయి

మొదటిపేజీ తరువాయి..



బ్రహ్మోస్ మిస్సైల్ వినియోగించారని శనివారం విడుదలైన ఓ రిపోర్టులో ఉంది. పాకిస్తాన్ సైతం భారత్ ముమ్మాటికీ బ్రహ్మోస్ క్షిపణులను తమపై దాడికి వినియోగించిందని ఆరోపించింది. ఉద్దేశపూర్వకంగా పాకిస్తానే ఆ రిపోర్టులు రిలీజ్ చేసిందని భారత్ భావిస్తోంది. భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ వాడటం ద్వారా లక్ష్యాలను వందకు శాతం ఛేదించాయని పాకిస్తాన్ విదేశాంగ ఓ ప్రకటనలో పేర్కొంది. హామర్ అనే గగనతతం నుంచి ఉపరితలం మీదకు ప్రయోగించే మిస్సైల్ వినియోగించినట్లు రిపోర్టులు వచ్చాయి. దాంతో పాటు స్కాల్ప్ అనే లాంగ్ రేంజ్ గగనతల క్రూయిజ్ మిస్సైల్ వాడి ఉగ్రవాదుల శిబిరాలలో పాక్ లోని కొన్ని టార్గెట్స్ ఛేదించారని ప్రచారం జరిగింది. భారత వైమానికి దళాలు రాఫెల్ ఫైటర్ జెట్స్ నుంచి హామర్, స్కాల్ప్ మిస్సైల్స్‌ను విజయవంతంగా ప్రయోగించి ఉంటాయని మరికొన్ని రిపోర్టులు ఉన్నాయి. బ్రహ్మోస్ అనేది లాంగ్ రేంజ్ లక్ష్యాలు ఛేదించగల క్రూయిజ్ మిస్సైల్. యుద్ధ విమానాల నుంచి దీనిని భూ ఉపరితలం, గగనతలం, నీళ్లలోనూ ప్రయోగించే అవకాశం ఉంది. భారత్ బ్రహ్మోస్ క్షిపణులతో దాడులకు దిగినందునే తాము యూనైటెడ్ నేషన్స్ ఛాప్టర్ ఆర్టికల్ 51 ప్రకారం ఆత్మరక్షణ కోసం ఎదురుదాడి చేశామని పాకిస్తాన్ వాదిస్తోంది. ఆ కారణంగానే పాకిస్తాన్ సైన్యం సరిహద్దుల్లో భారత్ నగరాలపై దాడులు చేయాల్సి వచ్చిందని వితండవాదం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా బ్రహ్మోస్ మిస్సైల్స్ వినియోగించినట్లు భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. పాకిస్తాన్ చేసిన ఆరోపణలపై భారత్ స్పందించలేదు. తమ వద్ద ఉన్న అత్యాధునిక మిస్సైల్స్ అవసరం లేకుండానే పాక్, పీఓకేలోని టెర్రరిస్ట్ క్యాంపులను టార్గెట్ చేసి లేపేసామని మాత్రం భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత్ మాత్రం ఎస్400 ద్వారా, ఆకాష్ ద్వారా పాక్ చేసిన దాడులను విజయవంతంగా ఎదుర్కొంది. ఇదే విషయాన్ని భారత బలగాలు చెబుతున్నాయి. ఎస్400 సుదర్శన చక్రంలా సరిహద్దులో పాక్ డ్రోన్లు, మిస్సైల్స్, ఫైటర్ జెట్ల పని పట్టిందని తెలిసిందే. బ్రహ్మోస్ క్షిపణిని భారతదేశం, రష్యా కలిసి రూపొందించాయి. దీని పరిధి 700 కిలోమీటర్ల వరకు ఉంటుంది. బ్రహ్మోస్ ఇప్పటివరకు ఎప్పుడూ విఫలం కాలేదు. ఆ మిస్సైల్‌కు భారతదేశంలోని 'బ్రహ్మపుత్ర నది' పేరు, రష్యా 'మాస్కో' ను కలిపి 'బ్రహ్మోస్' గా పేరు పెట్టారు. ఈ మిస్సైల్ కోసం భారతీయ కంపెనీ పాత్ర 51 శాతం ఉండగా, రష్యా కంపెనీ 49 శాతం పాత్ర పోషించింది. దీనికి మేనేజింగ్ డైరెక్టర్ భారతీయుడు కాగా, రెండో అధికారి రష్యాకు చెందినవారని సమాచారం. పాక్ వరుస డ్రోన్ దాడులు, కాల్పులకు పాల్పడటంతో భారత బలగాలు రావల్పిండిలోని నౌర్ ఖాన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ మీద, పంజాబ్ లోని షిర్కోట్ రఫీఖి ఎయిర్‌బేస్, పంజాబ్ ఛక్వాల్ లోని మురీద్ ఎయిర్‌బేస్ క్యాంప్ మీద భారత బలగాలు అటాక్ చేసి తమ సత్తా చూపాయి. వాటితో పాటు స్కర్దు, బోలారి, జాకోబాబాద్, సర్గోధాలోని ఎయిర్ బేస్‌లు సైతం ధ్వంసమయ్యాయని సమాచారం. తమ దేశంలో ఉగ్రదాడులు చేయనంత వరకే శాంతి మంత్రాన్ని జపిస్తామని, పాక్ హద్దు మీరితే భారత బలగాలు బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.

# ముద్దుగుమ్మల కోసం సిద్ధమైన బుద్ధవనం..

మొదటిపేజీ తరువాయి..

సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలుకుతారు. బుద్ధపూర్ణిమ కావడంతో బుద్ధుడి పాదాల వద్ద అందగత్తెలు పుష్పాంజలి ఘటిస్తారు. మహా స్తూపం వద్ద ఫొటో షూట్‌లో పాల్గొంటారు. మహాస్తూపంపై ఉన్న విగ్రహాల గురించి వారికి ప్రముఖ బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి వివరిస్తారు. మహాస్తూపం లోపల ముద్దు గుమ్మలు అష్టబుద్ధుల వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తారు. ఆ తర్వాత మహాస్తూపం లోపల మూడు నిమిషాలు ధ్యానం చేసి ఐదు నిమిషాల పాటు మాంగ్స్ చాటింగ్‌లో పాల్గొంటారు. మరోవపు మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి%తొ%మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిథ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు.. వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు..సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

## నేడు భారత్ -పాకిస్తాన్ తొలి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ స్థాయిలో ఈ చర్చలు జరగనున్నాయి. అయితే, ఈ చర్చలు ప్రస్తుతానికి కేవలం కాల్పుల విరమణకు మాత్రమే పరిమితం కానున్నాయి. ఇతర ముఖ్యమైన అంశాలపై తదుపరి దశలో చర్చలు జరిగే అవకాశం ఉంది. భారత్ ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. రక్షణ బలగాలను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేస్తూ నే, వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. పాకిస్తాన్ ఒకవేళ దాడులకు పాల్ప డితే, వాటికి దీటుగా ప్రతిదాడులు చేయాలని భారత రక్షణ బలగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడ్డాయి. మరోవైపు, వీసాల రద్దు , సింధు జలాల ఒప్పందం రద్దు వంటి ఆంక్షలు కొనసా గనున్నాయి. రాబోయే రోజుల్లో భారత్ మరిన్ని ఆంక్షలను చర్చల ద్వారా పాకిస్తాన్‌పై విధించే అవకాశం ఉంది. పాకిస్తాన్ జాతీయ భద్రతా సలహాదారు స్వఫోన్ చేసి కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడం గమనార్హం. ఇటీవల జరిగిన పరిణామాల్లో పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించు కుంది. భారత వైమానిక దాడుల్లో 11 పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ప్రతిదాడుల్లో పాకిస్తాన్ యొక్క ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కూడా తీవ్రంగా నష్టపోయాయి. పాక్ ఆక్ర మిత కాశ్మీర్‌లోని 9 తీ వ్రవాద స్థావరాలను కూడా భారత్ ధ్వంసం చేసింది. భారత వైమానిక మెరుపు దాడుల్లో ఐదుగురు కరుడు గట్టిన తీవ్రవాదులు హత మయ్యారు. సైనికపరంగా పాకిస్తాన్ ఊహించని స్థాయిలో నష్టపోయింది. అమెరికా మధ్యవర్తిత్వం , అంతర్జాతీయ ద్రవ్య నిధి ద్వారా పాకిస్తాన్‌కు 1 బిలియన్ డాలర్ల రుణ మంజూరు వంటి అంశాలు కూడా పొరుగు దేశంపై ఒత్తిడి తెచ్చాయి. అంత ర్జాతీయంగా ఒంటరిగా మారిన పాకిస్తాన్‌కు ప్రపంచ దేశాల నుండి మద్దతు కరువైంది. సైనిక చర్యలను నిలుపు దల చేయాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్న తర్వాత, చైనా పాకిస్తాన్ యొక్క సార్వభౌమాధి కారాన్ని కాపాడుతామని ప్రకటన చేయడం విశేషం. మరింత నష్టపోకుండా ముందు జాగ్రత్త పడిన పాకిస్తాన్, చర్చల ద్వారా శాంతికి చేతులు చాచింది.

## ఐరాసలో పాక్‌ను ఎండగట్టనున్న భారత్

మొదటిపేజీ తరువాయి..

(టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ, ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలతో త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)కి ఒక ప్రతినిధి బృందాన్ని పంపనుంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడిని ఖండిస్తూ యూఎన్ఎస్‌సీ విడుదల చేసిన ప్రకటనలో టీఆర్ఎఫ్ పేరును చేర్చకుండా పాకిస్థాన్ అడ్డుకుందని భారత్ తీవ్రంగా ఆరోపించింది. ఈ దాడికి తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకున్నప్పటికీ, పాక్ దౌత్యపరంగా ఉగ్రసంస్థలకు అండగా నిలుస్తోందని ఈ చర్య స్పష్టం చేస్తోందని భారత వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత పుట్టుకొచ్చిన టీఆర్ఎఫ్, లక్షిత హత్యలు, ఉగ్రవాదుల నియామకం, ఆయుధాల అక్రమ రవాణా వంటి అనేక హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతోందని భారత్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1267 (1999) కింద ఏర్పాటైన... ఐసిల్ (దాయెష్) మరియు అల్-ఖైదా ఆంక్షల కమిటీగా కూడా పిలువబడే ప్రత్యేక కమిటీ వచ్చే వారం సమావేశం కానుంది. ఈ కమిటీ ఉగ్రవాద నిర్మూలనకు, ముఖ్యంగా ఐసిల్, అల్-ఖైదా మరియు వాటితో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై ఆంక్షల అమలును పర్యవేక్షిస్తుంది. ఈ సమావేశంలో టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా అధికారికంగా గుర్తించి, దాని సభ్యులపై ఆంక్షలు, ప్రయాణ నిషేధాలు విధించాలని భారత్ డిమాండ్ చేయనుంది.

## బట్టలిప్పి గుంజీలు తీయిస్తా

మొదటిపేజీ తరువాయి..

చేష్టలు చేస్తున్నాడు అంటూ మండిపడ్డారు. ఆదివారం నాడు గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తన నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలి. హద్దులు మీరి నువ్వు మాట్లాడావు, అందుకే నేను కూడా హద్దులు దాటి సమాధానం చెప్పాల్సి వస్తోంది. అసలు, ఈటలను తిట్టడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టాను" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి ఈటల ఏనాడూ మాట్లాడలేదని, కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆయన ఆరోపించారు. బీజేపీలో ఆశించిన పదవులు దక్కకపోవడంతో ఈటల రాజేందర్ తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. "గంజాయి తాగిన వ్యక్తిలా, ఒక సైకోలా ఈటల ప్రవర్తిస్తున్నాడు. పదవి రాలేదన్న ఫ్రస్టేషన్‌లోనే ఆయన ఇలా మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. బూతులు మాట్లాడే వారికి బూతులతోనే సమాధానం చెప్పాల్సి వస్తుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయతలచి ఈటల వ్యాఖ్యలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారేమో కానీ, తాము మాత్రం అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని జగ్గారెడ్డి హెచ్చరించారు. "మళ్ళీ ఇంకోసారి ముఖ్యమంత్రి గురించి గానీ, కాంగ్రెస్ పార్టీ గురించి గానీ తగని రీతిలో మాట్లాడితే నడిరోడ్డు మీద బట్టలు విప్పి గుంజీలు తీయిస్తాం" అంటూ తీవ్ర పదజాలంతో జగ్గారెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. ఈటల తన పరిమితుల్లో ఉండి మాట్లాడటం నేర్చుకోవాలని సూచించారు. అంతకుముందు హైదరాబాద్ శివారు బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్‌కు హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేత నోటీసులు జారీ చేసిన ఘటన తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నిన్న హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పెద్ద శాడిస్ట్, సైకో. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంలోనే ఆయన ఆనందం పొందుతున్నారు. రాష్ట్రంలో తుగ్లక్ ప్రభుత్వం నడుస్తోంది. ప్రజల జోలికి వస్తే ఖబడ్దార్," అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి వాస్తవాలను సీఎం గమనించడం లేదని, తన చుట్టూ ఏం జరుగుతుందో కూడా ఆయనకు తెలియడం లేదని దుయ్యబట్టారు.

# ఎన్ని అడ్డంకులు ఉన్న సదర్ మాట్ ప్రత్యేక కాలువ

నిర్మించాల్సిందే రైతాంగం మొర



**ఖానాపూర్ మే 11 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పాత తాలూకాకు పాడిపంటల్లో సదర్ మాట్ కెనాల్ రైతులకు అండగా నిలిచింది ఖానాపూర్ కడెం రైతాంగానికి సదర్ మాట్ 1892 అప్పటి నిజాం ప్రభుత్వం అడ్డుకట్ట వేసి ఇది సదరుకామాట్ అందరికీ సంబంధించిన కాలువగా సదర్ మాట్ అని నామకరణం చేశారు అప్పటినుండి సదరమాట్ కాలువ పట్టే అన్నం పెట్టే అన్న చందంగా ఉన్న సదర్ మార్ట్ బ్యారేజ్ కొంతమంది స్వార్థపరులు స్వలాభం కోసం కమిషన్ల కోసం కక్కుర్తి పడి నిర్మాణం పక్క నియోజకవర్గంలో చేసి ఇక్కడ రైతాంగానికి నట్టేట ముంచారని రైతులు మొర పెట్టుకుంటున్నారు ఈ నిర్మాణ ఒప్పందంలో పాత సదరమాట్ కెనాల్ లో ప్రత్యేకంగా నీటిని నింపేందుకు 7 కిలోమీటర్ల కొత్త కాలువను నిర్మిస్తామని అప్పటి బి ఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారని అన్నారు ప్రస్తుతం సదర్ మాట్ కు ప్రత్యేక కాలువ నిర్మాణానికి అటవీశాఖ అడ్డుగా ఉంటుందన్న వివాదం రైతాంగల్లో ఆందోళన వ్యక్తం చేస్తుంది ఏది ఏమైనా ఖానాపూర్ కడెం మండల రైతాంగాన్ని గత పాలకులు పట్టించుకోకుండా నిర్మల్ నియోజకవర్గంలోని పొన్కల్లో బ్యారేజ్ నిర్మించడం శోచనీయమన్నారు గత ప్రభుత్వంలో ప్రతిపక్షమే లేకుండా ఒక్కరు కూడా పోనకల్లో బ్యారేజ్ నిర్మాణానికి అడ్డు రాకుండా అన్యాయం చేశారని రైతాంగం ఆవేదన వ్యక్తం చేసింది ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలకు శాశ్వతంగా మొదటి ప్రాధాన్యతగా సదరమాట్ కెనాల్ లో ఈ ప్రాంత 14 వేల భూములకు రెండు పంటలకు సరిపడా నీరును స్టాక్ గా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతాంగం డిమాండ్ చేస్తోంది కేవలం ఆ ప్రాంత రైతుల భూములకు ఎక్కువ శాతం నష్టపరిహారం చెల్లించేందుకే ఈ అప్పటి నాయకుల కమిషన్ల కొరకు బ్యారేజ్ నిర్మాణాన్ని తరలించారని ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా గత ప్రభుత్వం ఇచ్చిన మాటను ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వం రైతాంగ పక్షపాతి కాంగ్రెస్ అని వ్యాఖ్యానిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రితో సహా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడం పల్లి సదర్ మాట్



పాత చోట నీటిని నింపేందుకు కొత్తగా నిర్మించిన బ్యారేజ్ నుండి7 కిలోమీటర్లు ప్రత్యేక కాల్వ నిర్మించాల్సిందేనని లేని పక్షంలో సదర్ మాట్ రైతాంగ పోరాట సమితి ఖానాపూర్ కడెం మండలాల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేయక తప్పదని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకోవాలి : ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని తన దైన శైలిలో అభివృద్ధిచేసి చూపిస్తామన్న ప్రస్తుత ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ కడెం మండలాల రైతాంగానికి జీవన ఆధారమైన 7 కిలోమీటర్ల ప్రత్యేక కాలువ నిర్మాణానికి చొరవ చూపి ఈ ప్రాంత రైతులని ఆదుకోవాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, మే 11(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుతున్న 2,4,6 సెమిస్టర్ల విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 20 నుంచి 25వ తేదీ వరకు, 4వ సెమిస్టర్ పరీక్షలు 26 నుంచి జూలై 2వ తేదీ వరకు, 2వ సెమిస్టర్ పరీక్షలు జూలై 4 నుంచి 10వ తేదీ వరకు ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫీజు కట్టని వారు మరియు పరీక్షలు రాయని వారు కూడా రెండవ సెమిస్టర్‌కు సంబంధించిన ఫీజు కట్టుకోవచ్చని పేర్కొన్నారు. కావున విద్యార్థులుపై విషయాన్ని గమనించి ఫీజును ఆన్లైన్లో ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని, మీ సేవ సెంటర్ ద్వారా గాని చెల్లించాలని సూచించారు. ఇతర వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## పాఠశాలలో చేరాలంటూ మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వినూత్న ప్రచారం






**ఖానాపూర్ మే 11 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాల మస్కాపూర్ లో చెరాలంటూ ప్రవేట్ పాఠశాలకు దీటుగా వినూత్న ప్రచారాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులతో సహా ఉపాధ్యాయ బృందం ప్రచారం చేపట్టారు కానీ నాణ్యమైన విద్యకోసం తమ పాఠశాలలో చేరాలని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. పాఠశాలలోని ప్రత్యేకత ను వివరిస్తూ ఆదివారం ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, టీచర్లు కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, కిషన్ ప్రసాద్ లు అభివృద్ధిని సూచిస్తూ 10 ఫ్లెక్సీలు దగ్గరుండి ఏర్పాటు చేశారు. ఇటీవలి పదవతరగతి ఫలితాలు, పాఠశాలలో అనుభవజ్ఞులైన బోధకుల వివరాలు, పాఠశాలలోని సౌకర్యాలు, సాధించిన విజయాలు వివరిస్తూ ఫ్లెక్సీలు ఖానాపూర్ పట్టణంలోని పలు వీధులతో పాటు సూర్జా పూర్ బాదనకుర్తి గ్రామాలలో ఏర్పాటుచేశారు. ప్రభుత్వ బడిబాట కార్యక్రమం ప్రారంభం కాకముందే ముందస్తుగా మస్కాపూర్ ఉపాధ్యాయులు చేస్తున్న ఈ ప్రచారాన్ని మస్కాపూర్ గ్రామస్తులతో పాటు ఖానాపూర్ ప్రాంత నిర్మల్ జిల్లా లోనిపలువురు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా నిర్వహించాలి : కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 11, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే 91829 58858 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీఓ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది





**బెల్లంపల్లి, మే 11(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 326వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పేరు చెప్పుకోని గుప్తా దాత పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 326వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, గన్నెవరం తిరుమల చారి,రంగ సురేష్, మాటూరి వర ప్రసాద్, యూసుఫ్,చెందుపట్ల లింగమూర్తి, ఏజాజ్, కేశబోయిన శ్రీనివాస్, ఖధీర్, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దండేపల్లి, మే 11 ప్రజాజ్యోతి :** మండలం జె.వి.ఎన్.ఆర్.జడ్పీఎస్ఎస్ ద్వారక ప్రభుత్వ పాఠశాల 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్కూల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ;దాదాపు రెండున్నర దశాబ్దాల అనంతరం ఒక చోట కలిసిన మిత్రులంతా ఆనందంగా గడిపారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులంతా ఒకరికొకరు యోగక్షేమాలు,ప్రస్తుత పరిస్థితులపై తెలుసుకున్నారు. చిననాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో జరిగిన అల్లరి పనులను నెమరువేసుకున్నారు. ప్రస్తుత సమాజ పోకడలతో బిజీ బిజీగా ఉన్న జీవన గమనాలను మరిచి బాల్య మిత్రులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించుకుని, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందం, మమత, రాంప్రసాద్, మౌళి పద్మ, స్కూల్ చైర్మన్ శంకరయ్య. పూర్వ విద్యార్థులు. రమేష్, ఎల్.మల్లేష్, ఎస్. మల్లేష్, సతీష్, టి.నరేష్, వెంకటరమణ, రవి, శ్రీధర్, శివ, సత్యనారాయణ, దుర్గయ్య, శంకర్,సుధాకర్, రాము, లక్ష్మినారాయణ బాలాజీ, శిరీష సునీత, మంజుల, అనసూర్య, కమల, దీప, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ట్రై కార్ చైర్మన్ బెల్లమయ్య నాయక్, ఏఐసీసీ రాహుల్ పాల్
- ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌ల వెల్లడి
- కొత్త నాయకులను తయారు చేయడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన









**ఖానాపూర్ మే 11 (ప్రజా జ్యోతి) :** ఆదివాసీలు, గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గిరిజన నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకర్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు అన్నారు ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం, శిక్షణ తరగతులు ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దాంతో పాటు ఇటీవల ఉగ్రదాడులలో మృతి చెందిన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాల పాటు మౌనం వహించారు.అనంతరం ఏఐసీసీ ట్రైనింగ్ జాతీయ కోఆర్డినేటర్ రాహుల్ పాల్ ఆదివాసి గిరిజన నాయకులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ. ఆదివాసి గిరిజన నాయకులకు నాయకత్వం వహించేలా ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల హక్కులపై అవగాహన కల్పించడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను, స్థితిగతులపై తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పరుస్తున్నామని అన్నారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నం చేస్తుందని, ప్రతి ఒక్కరూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను మరువకుండా ఉండాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. రాజ్యాంగమే మనకు రక్షా అని, రాజ్యాంగం ప్రమాదంలో ఉందని దీన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మనకు రావాల్సిన వాటా కోసం పోరాడాలని అన్నారు. నాడు హక్కులకై పోరాడిన బిర్సా ముండా,కొమరం భీం లాంటి మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క, మరియు మేధావులు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.ఈ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లబ్ధిదారులకు అందని సబ్సిడీ




**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 11 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలో గ్యాస్ లబ్ధిదారులకు నేరుగా తమ అకౌంట్లో సబ్సిడీ అందే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చేపడుతున్న కొందరు అక్రమార్కులు ఇదే అదనంగా భావిస్తూ సబ్సిడీ నీ లబ్ధిదారులకు అందకుండా అమాం తం మింగేస్తున్నరన్న ఆరోపణలు వెల్లువెత్తిన వైనం లబ్ధిదారులు వినియోగిస్తున్న సిలిండర్లపై సబ్సిడీ నేరుగా తమ అకౌంట్లోకి వచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు గ్యాస్ ఏజెన్సీలు వినియోదారులకు కాకుండా వ్యక్తిగత వ్యాపార వ్యక్తులకు చేరవేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు అక్రమ గ్యాస్ దందాను వెంటనే నిలిపి వేసే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు.

## ఆదివాసులకు అండగా ప్రభుత్వం ఉంటుంది

– మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యాం నాయక్




**ఖానాపూర్ మే 11 (ప్రజా జ్యోతి) :** ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదివాసులకు అండగా ఉంటుందని ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యామ్ నాయక్ అన్నారు ఆదివారం ఉమ్మడిఆదిలాబాద్ జిల్లా ఆదివాసి సమ్మేళనం జన్నారం మండల కేంద్రంలో జరిగింది పాల్గొన్నా సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా శ్యామ్ నాయక్ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసులకు పెద్ద పీట వేసేందుకే ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించని ఇంద్రవెల్లి అమరవీరుల నివాళి కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టిందని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సైతం వారి అభివృద్ధికి దోహదం చేస్తున్నారన్నారు ఆదివాసుల్లో ఉన్న అన్ని జాతులను జాగృతం చేసేందుకే ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జపటేల్ తనదైన శైలిలో ఆదివాసులకు సహకరిస్తున్నారని ఆదివాసి ఎమ్మెల్యే గెలుపు ఈ జాతికి ధైర్యాన్ని నింపిందని వేదిక పై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఏఐసిసి అధికారులు రాహుల్ బొజ్జు, చైర్మన్ బెల్లమయ్య నాయక్,ఆత్రం సుగుణ తో పాటు ఉమ్మడి జిల్లాలోని ఆదివాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నరసింహుని కళ్యాణం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 11, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని వెంగ్వాపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆదివారం నృసింహ జయంతి సందర్భంగా వెంగ్వాపేట శ్రీ లక్ష్మీ నరసింహునికి ఉదయం పంచసూక్త పారాయణం చేస్తూ పంచచామృతాలతో అభిషేకం చేశారు. తర్వత అష్టోత్తర శత నామార్చన జరిపి నివేదన, మంగళాశాసనం, శాత్తుమర జరిపారు, అనంతరం వేదపండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్, సోన్‌కు చెందిన కట్టె కళ్యాణ్, ఇమ్మడి సంతోష్‌లు కళ్యాణ మంత్రోచ్చారణలతో కళ్యాణోత్సవం జరిపారు. మొదట విశ్వక్సేనారాధన, వాసుదేవ పణ్యాఃవాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం చదివి కన్యాదానం నిర్వహించారు. పండితులు ఆచార్య కళ్యాణ్ చదివిన లక్ష్మీ నారసింహుని ప్రవర వీనుల విందుగా సాగింది. ఈ సందర్భంగా కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు చక్కటి అన్నప్రసాదాన్ని అందించారు. నారసింహుని ప్రసాదంగా వడపప్పు, బెల్లం పానకాన్ని భక్తులు అత్యంత భక్తితో స్వీకరించారు. ఈ కళ్యాణోత్సవంలో ఆలయ శాశ్వత దర్మకర్తలైన




వకుళాభరణం కృష్ణమూర్తి, శ్యమంత దంపతులు కన్యాదానం చేసి కళ్యాణ యజమానులుగా ఉన్నారు.గ్రామవాసులే కాకుండ నిర్మల్ జిల్లా ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.





## కొమ్రం భీమ్ విగ్రహ ఆవిష్కరణ

సిర్పూర్(టి) ప్రజాజ్యోతి మే 12 : కొమురం భీం జిల్లా చింతల మానేపల్లి






మండలం డబ్బా గ్రామానికి రేపు తేదీ 12- 5- 2025 సోమవారం రోజున మధ్యాహ్నం 3: గంటలకు అడవి బిడ్డల ఆరాధ్య దైవం గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర మహిళ, శిశు, గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దనసరి సీతక్క.ముఖ్య అతిథిగా విచ్చే యూచున్న సందర్బంగా సిర్పూర్ మండల నాయకులు అర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ విచ్చేయనున్నారు కావున ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, ఆదివాసీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ధ సత్యం మాజీ ఎంపీపీ సిర్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, సోహెల్ హేమద్, మాజీ ఎంపీటీసీ, అఖిల్ హైమద్, నాయకులు నగారడే రాజు, దుర్గం తుల్సిరాం, మహేష్, ఎల్ములే కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాను

### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవలో ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే11.** మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మన్యంకొండ దగ్గర కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరిపైనా స్వామి వారి అనుగ్రహం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే




**జడ్చర్ల మే 11 ప్రజా జ్యోతి** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ వారి సహకారంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపును స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు బిగ్ టీవీ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు మీడియా రంగంలో బిగ్ టీవీ ఛానల్ సామాజిక సేవ కోసం వైద్యశిబిరంలో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 139 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని శిబిరం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత, పోలాది రామ్మోహన్ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

### – ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి



**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ సమీపంలోని ఏ బి సి మైదానంలో నెలరోజుల పాటు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శిక్షణ శిబిరం ఇన్చార్జీలు మొహమ్మద్ మోసిన్, సతీష్ లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు www.hyccricket .org లింకు ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఇతర వివరాల కోసం 6302006138 నెంబర్ లో సంప్రదించాలని,ఈనెల మే 13వ, తేదీ ఉదయం 9:00 వరకు దరఖాస్తు చేసుకోవాలి అని వారు సూచించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలపై ప్రకటనలు కూడా జారీ చేయడం జరిగిందని ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ మెలుకువలు నేర్చుకోవాలని మహమ్మద్ మోసిన్,సతీష్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ అభిమానులను ఆయన కోరారు. గతంలో ఉమ్మడి జిల్లాకు మాత్రమే ఒక క్రికెట్ టీం ఉండేదని ప్రస్తుతం అన్ని జిల్లాలకు కొత్తగా క్రికెట్ టీం లను ఏర్పాటు చేయడంలో భాగంగా నాగర్కర్నూల్ జిల్లాకు కూడా ఒక టీం ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.అన్ని జిల్లాలను కలుపుకొని ఆరు లీగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయిలో జట్ల ద్వారా ప్రతిభ కనబరిచిన వారిని క్రికెట్ అసోసియేషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### – రజక రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక



**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉచిత కరెంటు బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను గతంలో రెండు సార్లు కలిసి చెప్పడం జరిగింది సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగ యువతకు మరియు వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు బాలకృష్ణ,మండల అధ్యక్షులు,కొత్ర మల్లేష్,జిల్లా కార్యదర్శి సురేష్, రాములు,బొమ్మ కంటి సైదులు పాల్గొన్నారు.

## త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు లైన్ క్లియర్

**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని టియుజేడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ తో కూడిన బృందం హైదరాబాద్ లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నూతన అక్రిడేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు,గృహ నిర్మాణ వంటి పథకాలలో అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.జర్నలిస్టుల కుటుంబాలకు సంబంధించిన అనేక సమస్యలపై తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, మహబూబ్ నగర్, గద్వాలలో జర్నలిస్టులకు మొదటి, రెండవ విడత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్థామని అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయండి

### – అఖిలభారత ఐక్య రైతు సంఘం




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే11:** ఆదివారం రోజు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం (భగత్ సింగ్ భవన్) లో సంఘం అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యక్రమాలను కమిటీ చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.2014 కంటే ముందు బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుపై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధర వచ్చేటప్పుడు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రహితంగా క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు అన్నారు. వీటి స్థానంలో దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. ఇది అమలు జరిగితే దేశ రైతాంగం వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలను ఆశ్రయిస్తారన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకొని దేశ రైతాంగాన్ని తమ పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి తమ పనిగంటలు తగ్గించుకోవడం, పని భద్రత , వారి శ్రమకు తగిన వేతనం, పని చేస్తున్న సందర్భంలో వస్తున్నటువంటి అనేక ఆటంకాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూల మైనటువంటి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. కార్మిక, కర్షక,వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మిక ల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే మే 20న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయుటకు మే 16, 17, 18న జిల్లాలోని 13 మండలాల్లో, 200 గ్రామాలలో కరపత్రాల ప్రచారం, వీధి మీటింగులు నిర్వహించి ప్రచారం చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమ్మెను కార్మికులు, రైతులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ, సభ్యులు ఏ రాములు, ఆన%శీ%ద్, తాయప్ప, చంద్రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశం లో నాగర్ కర్నూల్ అసెంబ్లీలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నూతన బూత్ కమిటీల నిర్మాణంపై మరియు మహనీయుల జాతర నిర్వహణపై చర్చించడం జరిగింది.జిల్లా కమిటీ కార్యదర్శి గా పంజుగుల శంకర్,కార్యనిర్వాహక కార్యదర్శిగా సైదులు ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో పృధ్వీరాజ్,బీసమోళ్ళ యోసేపు, చంద్రకంటి రామన్న,కృపానందం,రమేష్,కళ్యాణ్, బొల్లి కురుమయ్య,మల్లన్న బాలు,మడుపు నాగేష్, భాస్కర్,పాల్గొన్నారు.

## ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి,అదనపు కలెక్టర్లు దేవ సహాయం అమరేందర్లతో కలిసి పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రజల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం %=నాఖీ=% పట్టా ఉన్న పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు చేయూత నందించడం కోసం బోరు బావి తవ్వించి నీటి సదుపాయం కల్పించడం,సౌర విద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచి వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.మే 18 తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భూగర్భ జల అధికారులు సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరుగుతుందని వెంటనే సౌర విద్యుత్ ద్వారా బోరుబావులకు పంపు సెట్లను ఏర్పాటు చేస్థామని,రైతులకోసం పండ్ల తోట మొక్కలను సిద్ధం చేస్తున్నామన్నారు.కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్.డి.వో మాధవి,గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి.టి.డి.వో ఫిరంగి,డిపిఓ మోహన్ రావు,జిల్లా ఉద్యానవన అధికారులు వెంకటేశం, జగన్,ఐటిడిఏ అధికారి జాఫర్,అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు,ఆర్ %డ% బి డి.ఈ జలంధర్,ఎంపిడిఓ, తహసిల్దార్ శైలేంద్ర,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు




**నాగర్ కర్నూల్,మే 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణం కొల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ భక్త లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం కుంకుమార్చనలు మరియు విశేష పూజలలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాదమును స్వీకరించారు. సామూహిక కుంకుమార్చనలలో పాల్గొన్న వారికి గురు మాత కాశంశెట్టి విజయలక్ష్మి స్వామి వెండి లక్ష్మీదేవి నాణాన్ని బహుమతిగా ఇచ్చారు. భక్తులందరూ భక్తి శ్రద్ధలతో జయంతి వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ వారు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 11:** పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గత వారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నూతన కమిటీ ఏర్పాటు కోసం ఎన్నికలు జరిగాయి, ఈ ఎన్నికల్లో విజయం సాధించి, కొత్తగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి , శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవనం ఆధునీకరణ కోసం ఆర్ అండ్ బి అధికారులతో ఎస్టిమేట్స్ చేయించాలని సూచించారు .మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ కు రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పనిచేయాలని, రాజకీయాలకు అతీతంగా, సామాన్యులకు అండగా ఉంటూ, ప్రజా సమస్యల్ని ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయంగా పనిచేయాల్సిన బాధ్యత నూతన కమిటీ భుజస్కంధాలపైన ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజ హితమైన వార్తల పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతకాయల వేంకటేశ్ , ధరణి, సంయుక్త కార్యదర్శులు సతీష్ కుమార్, కృష్ణ, మణి ప్రసాద్, ఇసి సభ్యులు రవి కుమార్, రామకొండ, షాబుద్దిన్, అహాద్ సిద్ధికి, బ్యూరో ఇంచార్జులు ఆంధ్రజ్యోతి రవీందర్ రెడ్డి, సాక్షి కిషోర్ కుమార్, సూర్య శివకుమార్, నమస్తే తెలంగాణా వేంకటేశ్వర్ రావు, మన తొలి వెలుగు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఉంటేనే సమాజంలో గుర్తింపు

- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు





**మొగుళ్ళపల్లి, మే 11, ప్రజా జ్యోతి :** చదువు ఉంటేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుదని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపెల్లి గ్రామంలో ఆదివారం 'పుల్యాల బలగం' పేరుతో పుల్యాల వంశీకులను ఏకం చేసేందుకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 'పుల్యాల' బలగం అధ్యక్షుడు పుల్యాల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుల్యాల వంశీయులను ఏకం చేసేందుకు గాను ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. పల్లెటూల్లో పుట్టి పెరిగి ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని అన్నారు. పుల్యాల వంశంలో అనేకమంది ఉన్నత స్థాయికి ఎదిగారని వారు ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రోత్సహించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. ఇప్పటికీ కొన్ని మారుమూల ప్రాంతాల్లో అంతారానితనం ఉందని, దాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్ధాలు వచ్చాయని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని కోరారు. చదువుతోనే సభ్యత, సంస్కారం పెరుగుతుం దని, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనప్పటికీ సమయాభావం వల్ల పుల్యాల వంశీయులను కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి మరో కార్యక్రమానికి వెళ్ళిపోయారు. ఆకట్టుకున్న మిట్టపల్లి పాటలు..పర్లపల్లి గ్రామంలో నిర్వహించిన పుల్యాల బలగం కార్యక్రమంలో గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన మిట్టపల్లి సురేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పుల్యాల వంశీయుల్లో కళాకారులు కూడా ఉన్నారని, అనేక రంగాల్లో వారు ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అనంతరం స్థానికుల కోరిక మేరకు మిట్టపల్లి సురేందర్ తాను రాసిన పాటలు పాడారు. కార్యక్రమంలో అంతకు ముందు కళాకారులు పాడిన పాటలు డబ్బు చప్పుళ్లు స్థానికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రచయిత శాఖ మూరి రవి,గేయ రచయిత వెన్నెల శ్రీనాథ్,రిటైర్డు ఏసీపీ పుల్యాల రవికుమార్, మడికొండ సిఐ పుల్యాల కిషన్, పుల్యాల మహేందర్, పుల్యాల పెద్ద సాంబయ్య,ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కష్టజీవుల బ్రతుకులు.. నాటు సారాకి బలి..

- గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా అమ్మకాలు.. - తండా నుంచి పల్లెలు, పట్టణాల దాక జోరుగా విక్రయాలు
- మద్యానికి బదులు, సారా తాగుతున్న పేదలు.. - చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారం మోస్తున్న మహిళలు
- గుడుంబా మూలలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ - మామూళ్ల మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు






**పర్వతగిరి, మే 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల వ్యాప్తంగా గ్రామాల్లో, పల్లెల్లో, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని గ్రామాల్లో, పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం గ్రామాలు, పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది. గతంలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.

**జోరుగా నాటుసారా తయారీ.. తాగి నోడికి త్వరలోనే అనారోగ్యం తయారీ.. :** మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు మండలకేంద్రంలోను సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ తండాల్లో, గ్రామాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్ద ఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో గత ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం తయారీని నిషేధించింది. దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పు మంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో,జీడీ మామిడితో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన అరటి పండ్లు, ఇతర మత్తు పదార్థాలతో, రకరకాలుగా గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.

**ధర తక్కువ మత్తు ఎక్కువ.. అందుకే మందుబాబులు నాటుసారా వైపు.. :** మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కోనాలన్నా రూ.200 లకు పైగానే ఖర్చువుతోంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరల్లో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో ఏ గ్రామంలో చూసిన పేద ప్రజలు, కూలీలు ఎక్కువగా తాగుతున్నట్లు తెలుస్తోంది. ;గుడుంబా అమ్మకాలు గుట్టు చప్పుడు కాకుండా చాప కింద నీరులా పారుతుంది. రోజువారి కూలీ పనులు చేసుకుని బతికేవారు చాలా మంది సారా, గుడుంబా తాగుతున్నట్లు సమాచారం.;

**గుడుంబా స్థావరాలు అమ్మకందారులపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు :** మండలంలోని నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేక పోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ప్రజలు చర్చించుకుంటున్నారు. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది ఉందని మండలం ప్రజలు అంటున్నారు.

# మే 26న హసన్ పర్తిలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి - నేదునూరి రాజమౌళి



**హసన్ పర్తి, మే-11(ప్రజాజ్యోతి) :** దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం రక్షింపబడి సామాజిక న్యాయం అందరికీ అందాలంటే బలమైన కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లె గ్రామంలో వస్కుల భరత్ అధ్యక్షతన శాఖ మహాసభ జరిగినది.ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ మే 26న హసన్ పర్తి హై స్కూల్ ఆవరణంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 27న శుభమస్తు గార్డెన్ లో 300 మంది ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాట రూపకల్పన చేయడం నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా హసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. గతంలో హసన్ పర్తి శాసనసభ నియోజకవర్గంగా ఉండేదని పాలకుల యొక్క స్వార్థంతో నియోజకవర్గాన్ని మార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000, విద్యార్థినీలకు స్కూటీలు, ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం, సన్న వడ్లకు 500 బోనస్, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు డబుల్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల ఐకెపి కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయలన్నారు. మెట్టు శ్యాం సుందర్ రెడ్డి సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ బలమైన శాఖల నిర్మాణం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందిని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశమునకు ముందు పుట్ట రాజు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగినది. సుబ్బయ్య పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్ట రాజు, కమిటీ సభ్యులుగా పుట్ట ప్రశాంత్ శేఖర్, పుట్ట లక్ష్మణ్, పుట్ట మనోజ్, రాళ్ల బండి రాజు, సుంచు బన్నీ, పుట్ట రవీందర్,చుంచు కొమురయ్య, పుట్ట తిరుపతి లను ఎన్నుకొనడం జరిగింది.

# స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి రూరల్ మే 11 (ప్రజాజ్యోతి) :** భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంత యువత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఇచ్చే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఆదివారం భూపాలపల్లిలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఎదురుగా ఉన్న ఎస్.డి.టి.సి ఆవరణలో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక చొరవతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి ఏరియా వారి సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాంతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణను ఇస్తున్నట్టు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్‌లో మొత్తం 38 రకాల కోర్సుల్లో అభ్యర్థులకు శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాల్లో స్కిల్ యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని, స్కిల్ డెవలప్మెంట్‌కి సీఎం రేవంత్ రెడ్డి అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ పట్టాలు పొంది బయటకు వచ్చిన యువతకు సరైన స్కిల్స్ ఉండటం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువత ఉద్యోగాలకి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు సింగరేణి అధికారులు శాలువా కప్పి సన్మానం చేశారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# నూతన వధు వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**దామెర, మే 11 (ప్రజాజ్యోతి) :** నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం దామెర శివారులోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దామెర మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెరుప్పుల శంకర్ - లలిత దంపతుల కుమార్తె స్నేహశ్రీ - శ్రావణ్ కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చల్లా కానుక అందించి వివాహ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వెంట మండల బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మేడిపల్లి శోభన్ బాబు, తాజా మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపిపి జాకీర్ అలీ, కాంతాల కేశవరెడ్డి, గరిగే కృష్ణమూర్తి, పున్నం సంపత్, కన్నెబోయిన రమేష్, సుంకరి శివకుమార్, వేల్పుల ప్రసాద్ లతో పాటు స్థానికులు పొలసాని ఇంద్రారెడ్డి, గంగిడి రాజేందర్ రెడ్డి, పొలసాని రాంరెడ్డి తదితరులు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా




**పరకాల, మే 11, ప్రజాజ్యోతి :** నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు మోకిడి దీపక్ ఇటీవలే రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆదివారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దీపక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నడికూడ మండల కేంద్రానికి చెందిన గోనెల సుదర్శన్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు మృతిచెందగా సుదర్శన్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, సర్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బోగి ఓదెలు అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వేణు గోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు




**ఆత్మకూరు, మే 11 (ప్రజాజ్యోతి) :** వేణు గోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆత్మకూరు మండల కేంద్రం లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆదివారం హోమం, చక్రస్నానం, నాగవల్లి కార్యక్రమాలు అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ఆధ్వర్యం లో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య జరిగాయి. శనివారం అర్ధరాత్రి వరకు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. సోమవారం జాతర జరగనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి కోరారు.

# మార్కుల ఫలితాలు సాధించిన హింగే లక్కీ విద్యార్థిని అభినందించిన నాగుర్ల వెంకన్న..




**ఎల్కతుర్తి మే 11 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ వారి కుమార్తె హింగే లక్కీకి ఇటీవల ప్రకటించినటువంటి ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 543 మార్కులు వచ్చినందుకు ఆదివారం రోజున తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసంలో లక్కీ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి, నాయకులు రామారావు, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

- పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాటు చెయ్యాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 11 (ప్రజా జ్యోతి) :** పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలని పనుల్లో జాప్యం చేస్తే సహించేది పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు. అనతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు చాలా స్లోగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు.పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాలేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్ల మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లు ను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మెయిన్ ఘాట్ వద్ద ఆర్చి స్లాబు వేసినట్లు దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని, పని ఎలా అయిపోతుంది చెప్పండి అంటూ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం కల్పనకు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ర్యాంకుల పంట

### రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు
### విద్యార్థులను అభినందించిన చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

కోదాడ టౌన్ ,మే 11 ( ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం విడుదల చేసిన తెలంగాణ ఎఫ్ సెట్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు.ఎఫ్ సెట్ విభాగంలో కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి 1302, పోసాని వంశీ 1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871, కుసుమ విక్షిత కుమార్ 4921, జనగాం ఓజస్వి 5472, సయ్యద్ హుజూఫా 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482,



కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్ 7731, శివ జ్యోతి 7840, షేక్ సమీర్ 8656, బానోత్ మధు ప్రసాద్ 8934, సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నప రెడ్డి సిరి 8245, మహమ్మద్ మోహిసిన్ 9745 ర్యాంకులు సాధించినారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ,జాతీయ స్థాయి ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ర్యాంకుల సాధనలో కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెవెన్ వండర్స్ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):
సెవెన్ వండర్స్ మిత్రమండలి సభ్యుల సహకారంతో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో పేదలకు





అన్నదానాన్ని నిర్వహించారు. తమ మిత్రుడు కోటేశ్వర స్వామి ఇటీవల అకాల మరణంతో మృతి చెందడంతో అన్నదానం పుణ్యకార్యమని భావించి అతని జ్ఞాపకార్థం 200 మంది పేదల కడుపు నింపేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు తమ సెవెన్ వండర్స్ మిత్రమండలి సభ్యులకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్టు గౌరవ సలహాదారులు పందిరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు యాద సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, సాయి కొత్తూరి శ్రీనివాసరావు, రామ్మూర్తి, వంగవీటి రామారావు, పైడిమర్రి సుధాకర్, నారాయణ, శంకర్రావు, సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యులు ఆగిర్ మధు, చల్లా అశోక్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు, అప్పన సతీష్, జగనీ ప్రసాద్, బెలిదే అశోక్ మహిళలు సునీత, రేఖ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

### -బైక్ ని తప్పించబోయి కారుకి తప్పిన పెనుప్రమాదం..

హుజూర్ నగర్ మే 11 (ప్రజా జ్యోతి)
కారు అదుపుతప్పి ఇటుక బట్టిలోకి దూసుకుపోయిన ఘటన ఆదివారం హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పల్లేటి సుందర్ గ్రాండ్ ఐ10 కారు (%ూ 11 జు ఖ % 4472 )మిర్యాలగూడ లోని బంధువుల వివాహానికి బయలుదేరారు. గోపాలపురం లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ సమీపంలోకి రాగానే వెనక నుంచి హొండాగ్లామర్ బండి అడ్డుగా రావటంతో దానిని తప్పించ బోయి కారు అదుపుతప్పి ఇటుక



బట్టీలను గుద్దుకుంది. కారు బెలూన్లు బెలూన్లు ఓపెన్ అయ్యేసరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.పల్లేటి రాములమ్మకు వెన్నుపూస, కాలుకు గాయం కావడంతో సూర్యాపేటలోని సంపత్ కుమార్ హాస్పిటల్ కు తరలించారు.

# బరువు వైశాల్యం పీడనం, ప్రయోగాల ద్వారా విద్యార్థులకు వివరిస్తున్న స్టేట్ రిసోర్స్ పర్సన్ సైన్స్ అధికారి ఎస్ కే. జాఫర్

### బాల్యం నుండే న్యాయ సంబంధ విషయాల “ జస్టిస్ లిటరసీ” పరిజ్ఞానం , అవగాహన అవసరం
### ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు
### వేసవి సెలవులలో కొత్త విషయాలను తెలుసుకోవడం అభినందనీయం
### ఎండి. సలీం షరీఫ్, కోదాడ మండల విద్యాధికారి, గెజిటెడ్ హెచ్ ఎమ్

కోదాడ టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో రైజింగ్ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, జన విజ్ఞాన వేదిక సారథ్యంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో




నిర్వహిస్తున్న బాల విజ్ఞాన సమ్మేళన, వేసవి శిక్షణ శిబిరం ల ను ఆదివారం నాడు కోదాడ పట్టణ ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు సందర్శించి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులకు న్యాయ సంబంధమైన విషయాలు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, జువైనల్ హోమ్, జువైనల్ కోర్టు, బాలికల సాధికారత , టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందటం తదితర అంశాల “జస్టిస్ లిట్రసి” న్యాయ అక్షరాస్యత విషయలు గురించి విద్యార్థులకు వివరంగా తెలిపినారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సైన్సు ఉపాధ్యాయులు షేక్ .జాఫర్ వైశాల్యము, బరువు, పీడనంకు సంబంధించి “ పేపరు – వాటర్ బకెట్” ద్వారా చేసిన ప్రయోగం విద్యార్థులను బాగా ఆకట్టుకున్నది. కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ మండల విద్యాధికారి ,గెజిటెడ్ హెచ్ఎం ఎండి. సలీం షరీఫ్ గారు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందించినారు, న్యాయవాదిగా మేకల వెంకట్రావు విద్యార్థులను ఉ






ద్దేశించి బాల్యంలో న్యాయ విషయాల పట్ల అవగాహన కల్పించడానికఅభినందించి పాఠశాల తరఫున శాలువాతో ఘనంగా సన్మానించినారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో కొత్త విషయాలను గురించి తెలుసుకోవడం జీవిత వ్యక్తిత్వం నైపుణ్యాలకు నాంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ,ఉపాధ్యాయులు ఎస్.కె. ఖజానీయా, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాకర్స్ క్లబ్ ఆర్థిక ప్రోత్సాహం

### విద్యార్థులు సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలి
### సర్కారు బడి విద్యార్థులు జిల్లా టాపర్ గా నిలవడం అభినందనీయం
### వాకర్స్ క్లబ్ ఆర్థిక ప్రోత్సాహం అందించడం అభినందనీయం

కోదాడ టౌన్ ,మే 11 (ప్రజా జ్యోతి):
బాయ్స్ హై స్కూల్ విద్యాభివృద్ధిలో వాకర్స్ క్లబ్ ఆర్థిక ప్రోత్సాహం అందించడం అభినందనీయమని కోదాడ మండల విద్యాధికారి ఎండి .సలీం షరీఫ్. అన్నారు. ఆదివారం పట్టణం పిఎంసి జడ్పీ బాయ్స్ హై

ప్రతిభ కనబరచడం నిజంగా గొప్ప విషయం, అభినందనీయమని, వారికి ఆర్థిక సహాయం అందించి తోడ్పడటం వాకర్స్ క్లబ్ కృషి అభినందనీయమని మాట్లాడినారు. పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం ,కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ కార్యక్రమంలో పాల్గొని



స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో జిల్లా టాపర్గా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తాళ్లూరి రేఖ శ్రీ 571 మార్కులు, కే, నరేందర్ 549 మార్కులు సాధించిన, పేద కుటుంబానికి చెందిన విద్యార్థులను జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో నిత్యం వాకింగ్ చేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు పుష్పగుచ్ఛం, మెమొంటో, శాలువాతో ఘనంగా అభినందన సన్మానం చేసి ఇద్దరికీ ఆర్థిక ప్రోత్సాహంగా 5000 ,3000 రూపాయలు అందించడం జరిగింది.
సందర్భంగా వాకర్స్ క్లబ్ బాధ్యులు కళ్యాణ్ బాబు, తిరుపతయ్య, జానకిరామ్ రెడ్డి, జొన్నలగడ్డ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు ఉపాధ్యాయుల గైడెన్స్ తో స్వయంగా కష్టపడి చదివి జిల్లా స్థాయిలో మాట్లాడినారు. సూర్యాపేట జిల్లా టాపర్గా నిలిచిన పాఠశాల విద్యార్థులను అభినందించడం వాకర్స్ క్లబ్ కృషికి అభినందనలు తెలిపినారు. భవిష్యత్తులో పాఠశాల విద్యాభివృద్ధిలో వాకర్స్ క్లబ్ సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ బడిలో చదవడం ద్వారానే విద్యార్థులకు సంపూర్ణ వికాసం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వాకర్స్ క్లబ్ సభ్యులు వీరభద్రం, అశోక్, కాజా ఫాతిమా, కోదండపాణి, అబ్దుల్ , ఖాజా , మధు, ఇంద్ర కిర ణ్, దస్తగిరి, ఖాజా మియా, సతీశ్, కాంతయ్య, మురళి, ముస్తఫా, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో పెరిగిన సమ్మెలు, బంద్ లు

### -దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
### -సీపీఎం పార్టీ మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డిహా

హుజూర్ నగర్ మే 11 (ప్రజా జ్యోతి)
దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో రోజురోజుకు సమ్మెలు

అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలను నియంత్రించకుండా, నిరుద్యోగ నిర్మూలనకు కృషి



,బంద్ లు పెరిగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం పార్టీ మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ విధానాల వల్ల అన్ని రంగాలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు.
దేశంలో కార్మికులు, రైతులు ఇతరత్రా 80 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్న ప్రధాన రంగాల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడే పనులలో నిమగ్నమయ్యారన్నారు. గతంలో వ్యవసాయ రంగంలో 52 శాతం మంది ప్రజలు జీవనం సాగించగా ప్రస్తుతం 48 శాతం మందికి తగ్గిందన్నారు. వ్యవసాయ రంగ పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నడంతో వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని చేయకుండా, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 20న వివిధ సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రదాడిలో 28 మంది మృతి చెందిన దానికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ మీద చేపట్టిన ఆపరేషన్ సింధు తో మంచి ప్రయత్నం జరిగిందన్నారు.హొఅయితే ప్రస్తుతం సీజ్ ఫైర్ తో యుద్ధం ముగిసినందున ఈనెల 12న జరిగే భారత్, పాక్ చర్చల్లో ఉగ్రవాద నిర్మూలనకు కఠినమైన నిర్ణయాలు జరిగే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఉగ్రవాదులకు నిలయంగా మారిన పాకిస్తాన్ పై హొంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తెచ్చే విధంగా కేంద్ర పాలకులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్ బ్రహ్మం,హొభూక్య పాండు నాయక్, వట్టెపు సైదులు,హొశీలం శ్రీను, బాలు నాయక్, పి. వెంకటరెడ్డి ,మురళి, సైదులు, సోమయ్య, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జ్వాలా నరసింహుని కళ్యాణం

చిలుకూరు మే 11 (ప్రజా జ్యోతి):
చిలుకూరు మండల కేంద్రంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల సమీపంలో నెరసిన పురాతన జ్వాల నరసింహ స్వామి కళ్యాణాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణాన్ని పొందూరి రమేష్-నర్మధ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు , దొంతగాని వీరాస్వామి, కొండా నరేష్, పొందూరి సైదయ్య, కొడారు రాము, మాదారపు గోవిందు, నర్సయ్య, సుదర్శనం, కాసాని రమేష్, పూజారి పృధ్వి ఆచార్యులు పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ రాజేందర్

కోదాడ టౌన్ ,మే 11 (ప్రజా జ్యోతి):
వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని శ్రీకర హాస్పిటల్ డాక్టర్ రాజేందర్





తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ ప్రక్క వీధిలో ఉన్న శ్రీకర హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ రాజ్ కుమార్ తో కలిసి ప్రారంభించి రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు.ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఈసీజీ,రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ రాజేందర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

### - బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, మే 11,(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వ్యాపార వ్యవస్థగా మారడాన్ని తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని, విద్యా హక్కు చట్టాన్ని ప్రభుత్వం పక్కాగా అమలు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం పేద




విద్యార్థులకు ఉచిత విద్యని అందించాలని నిబంధనలు ఉన్న వాటి అమలు మాత్రం నేటికీ శూన్యం తెలంగాణ రాష్ట్రంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ మాఫియా దోపిడిని అరికట్టడంలో నేటికీ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయన అన్నారు.ప్రైవేటుపాఠశాలల్లో పేద విద్యార్థులు చదు వుకునే అవకాశం ఈ తెలంగాణ రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆయన అన్నారు.అడ్మిషన్ల పేరిట పెద్ద మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడమే కాక పాఠశాల ఫీజులు అత్యధికంగా ఉండడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్య కి నోచుకోలేని పరిస్థితి ఏర్పడ్డదని ఆయన అన్నారు ప్రభుత్వం ఈసారైనా పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులుచదువుకునేలా చర్యలు తీసుకొని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలోవిద్యా ర్థులను చదివించాలిఅంటే తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లల్ని చదివించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని ఆయన అన్నారు. విద్య ని వ్యాపారం చేసి లక్షల రూపాయలుదోసుకుంటున్న యాజమాన్యాల పై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే మాత్రం ప్రభుత్వంపై ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, మురళీ యాదవ్, ఉపేందర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మీనృసింహుల కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు

దామరచర్ల, మే 11,( ప్రజాజ్యోతి ): మండలంలోని ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లిలో వెంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం స్వామివార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల



పండుగగా నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని జరిగిన కళ్యాణమహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆయన సతీమణి మాధవి, కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ దంపతులతో కలిసి పాల్గొన్నారు. పండితులు కళ్యాణ మహోత్సవాన్ని ఆగమ శాస్త్ర నియమాల ప్రకారంనిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామి, దేవేరుల పల్లకి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న లక్ష్మీ నరసింహుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. మహిమాన్విత వాడపల్లి క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొదిల శ్రీనివాస్, మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొందూటి సిద్దయ్య, ఈఓ బి. జ్యోతి,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ చంద్రమోహన్



**రెంజల్, మే 11(ప్రజాజ్యోతి ):** ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని రేంజల్ ఎస్సై కే చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతినిత్యం దొంగతనాలు ఎక్కువగా అవుతున్నాయని రెంజల్ మండల ప్రజలందరూ ఈ దొంగతనాలు జరగకుండా ఉండడానికి కొన్ని జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఆరుబయట నిద్రించవద్దని వేరే ఊర్లోకి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు మరియు ఆభరణాలు ఇంట్లో ఉంచకూడదని, ఒకవేళ ఇంటికి తాళం వేస్తే ఆ తాళం కనిపించకుండా ఉండేలా చూసుకోవాలని అలాగే ఆరు బయట బట్టలు అరవేసి ఉంచాలని ఎవరైనా ఇంటికి తాళం వేసి వేరే ఊర్లకు వెళ్ళేటప్పుడు దగ్గరలో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వవలెను అని తదితర జాగ్రత్తలు వహించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సదాశివ నగర్ ప్రజా జ్యోతి మే 11** సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన 2006 2007 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి 2006 2007లో చదువు చెప్పిన ఉపాధ్యాయులు రావడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారు చిన్నప్పటి చేసిన కోతి శ్రేష్టలు మరియు ఇతర చేష్టలను గుర్తు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

## టోల్ ప్లాజా అక్రమంగా నిర్మిస్తున్నారని రైతుల ఆవేదన !





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 11.** బిక్నూర్ టోల్ ప్లాజా, నూతనంగా నిర్మించుటకు. రైతుల పొలాలను ప్రారంభించారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా. నిర్మిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు పర్మిషన్ ఒక స్థలంలో. వేరొక సర్వే నెంబరు లో ఉంటే అక్రమంగా వేరొక స్థలంలో అది రైతులా పొలంలో నుండి. టోల్ ప్లాజా నిర్మాణానికి సిద్ధపడుతున్నారని. కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నా కానీ. టోల్ ప్లాజా కాంట్రాక్టులు అధికారులు ఎలాంటి. చర్యలు తీసుకోవట్లేదని. ఇంతటితో ఆపకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని. పక్కకు సర్వీస్ రోడ్ కూడా ఇవ్వకుండా. టోల్ ప్లాజా నిర్మించడమేందని. రైతులను మోసం చేసి ఎలా టోల్ ప్లాజా నిర్మిస్తారు. అని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

– కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



**పాల్వంచ ప్రజాజ్యోతి మే 11.** మందు పాతర పేలి మృతి చెందిన కానిస్టేబుల్ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పాల్వంచలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇటీవల ఆపరేషన్ కగార్ లో భాగంగా ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో నక్సలైట్ లు అమర్చిన ల్యాండ్ మైన్ పేలి వీర మరణం పొందిన కామారెడ్డి నియోజకవర్గం పల్వంచ మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శ్రీధర్ మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.

## ప్రాణహిత చేవెళ్ల పునర్ ప్రారంభంతో

### సంబరాలు జరుపుకుంటున్న రైతులు కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ న్యూస్ మే 11.** కామారెడ్డిపట్టణ కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్ వద్ద జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు. గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూరైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యంరైతుల పక్షపాతి షబ్బీర్ అలీ ప్యాకేజీ పనులపై సమీక్ష హర్షణీయం జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు హర్షణీయమని అన్నారునా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల కాళేశ్వరం 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు. జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం భూసేకరణ , తదితర బిల్లుల చెల్లింపు కోసం 23 కోట్ల





రూపాయలు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకం పై రైతుల ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా స్వస్యశ్యామలంగా మారుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు

# ఆనంద్ హాస్పిటల్ వెళ్తే అంతులేని ఆరోగ్యం

- ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు పోటెత్తిన రోగులు
- రోగులకు ఉచితంగా మందులు రక్త పరీక్షలు
- హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన, ఆనంద్ రెడ్డి,
- రోగులను పరీక్షించిన డాక్టర్స్ అరుణ్ రెడ్డి, పూజా రెడ్డి,

- ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు పోటెత్తిన రోగులు
- రోగులకు ఉచితంగా మందులు రక్త పరీక్షలు
- హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన, ఆనంద్ రెడ్డి,
- రోగులను పరీక్షించిన డాక్టర్స్ అరుణ్ రెడ్డి, పూజా రెడ్డి,



**ఆర్మూర్ మే 11 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపాలిటీ పెర్కిట్ లో నూతనంగా ఏర్పాటైన ఆనంద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు సేవ చేయడంలో మేము సైతం ముందుంటామని ఆనంద్ హాస్పిటల్ డాక్టర్, అప్పాల అరుణ్ రెడ్డి, తెలిపారు. దానికోసమే మా హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. దాదాపు 300 నుండి 500 వరకు రోగులను పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్మూర్ లోనే అత్యధిక ఆదునాథన పరికరాలతో ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశామని హైదరాబాద్ లో లాగానే వైద్యం ఇక్కడ కూడా ఉంటుందని సామాన్య ప్రజలు హైదరాబాద్ వెళ్లే పరిస్థితిలో ఉండరని అందుకని అలాంటి వైద్యమే ఇక్కడ అందిస్తామని తెలిపారు. చిన్నపిల్లల డాక్టర్ అయిన నేనుఅప్పుడే పుట్టిన పిల్లల నుండి పెద్దయ్యే వరకు వైద్యం అందిస్తానని తెలిపారు. మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్ ఫుల్ గా కొనసాగిందని తెలిపారు. పాల్గొన్న డాక్టర్ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రసూతి డాక్టర్గా పూజారెడ్డి, డిజిఓ**

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో పెర్కిట్ లో నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాదులో ఉండి కార్పొరేట్ వైద్యం చేయొచ్చు కానీ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో మేము ఆలోచించి మనం వైద్యులమైనప్పటికిని గ్రామీణ ప్రజానీకానికి వైద్య సేవలు అందించే సంకల్పంతో హాస్పిటల్ నిర్మించడం జరిగిందన్నారు. ప్రజల అనారోగ్య దృష్ట్యా ఆనంద్ హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. గర్భవతి అయినా నుండి ప్రసవం జరిగేవరకు పేషెంట్ నో జాగ్రత్తగా చూసుకునే బాధ్యత మాధవి తెలిపారు. ఉచిత మెగా క్యాంప్ లో గర్భవతులు బాలింతలకు మెరుగైన వైద్యం అందించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి క్యాంపులు ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తామని డాక్టర్ పూజా రెడ్డి, తెలిపారు.

**ఎముకల డాక్టర్ షారిక్, ఆర్థోపెడిక్**

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి రోగులను పరీక్షించడం జరిగిందన్నారు ఎముకలు కీళ్ల నొప్పులు ఉన్న రోగులు పచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. వారిని పరీక్షించి వైద్యం చేసి మోకాళ్ళ నొప్పులకు కీళ్ల నొప్పులకు ఎముకలకు చూపించు కోడానికి వచ్చిన రోగులను క్షుణ్ణంగా పరీక్ష చేసి ఉచితంగా పరీక్షలు మందులు అందించడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మెరుగైన వైద్య సేవలు ఆర్మూర్ ప్రాంత ప్రజలకు అందిస్తామని డాక్టర్ షారిక్ తెలిపారు.

**జనరల్ మెడిసిన్ డాక్టర్ గంప ధీరజ్ కుమార్**

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. వాతావరణ మార్పు ప్రభావంతో వచ్చే జ్వరాలకు సరైన చికిత్స చేసి మందులు ఇస్తేనే తగ్గుతుందని డాక్టర్ తెలిపారు. హెల్త్ క్యాంప్ కు వచ్చిన రోగులను పరీక్షించి దగ్గు జ్వరం విష జ్వరాలు జలుబు ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా పరీక్షలు జరిపించి మందులు ఉచితంగానే ఇవ్వడం జరిగింది రాబోవు రోజుల్లో ఆర్మూర్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని డాక్టర్ గంప దిరాజ్ కుమార్ తెలిపారు. హెల్త్ క్యాంపు లో భాగంగా స్త్రీల వైద్య సమస్యలు చిన్న పిల్లల సమస్యలు బిపి, షుగర్, విష జ్వరాలు, దీర్ఘకాలిక జ్వరాలు, నరాల కీళ్ల , ఎముకల నొప్పులు, బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్ష ఉచితంగా చేయడం జరిగింది ఎక్స్రే ఈసీజీ, ఉచితంగా తీయడం జరిగింది అని డాక్టర్,అరుణ్ రెడ్డి, తెలిపారు.

## ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యం



**ఆర్మూర్, మే 11 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, ప్రజల ఆరోగ్య విషయంలోనూ ముందుంటా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని మల్ల రెడ్డి నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగడం నారాయణ, (జక్రానపల్లి ) బి నెగిటివ్ రక్తం అవసరం ఉండగా సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన వెంటనే స్పందించి హాస్పిటల్ కి వెళ్లి రక్తాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి

## అప్పులు తీర్చలేక వ్యాపారి ఉరివేసుకొని మృతి




**ఆర్మూర్, మే 11 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రాజారాం నగర్ కాలనీ కి చెందిన గుడ్ల ప్రవీణ్,35 వృత్తి వ్యాపారం, వ్యాపారం చేసి కుటుంబం పోషించేవాడు అయితే వ్యాపారంలో నష్టం వచ్చిందని అప్పులు ఎక్కువయ్యాయని తీర్చే మార్గం లేదని నేను చనిపోతానని భార్యతో చెప్పి సాయంత్రం 6 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయాడు తిరిగి రాకపోయేసరికి ఉదయకాలం కుటుంబ సభ్యులు వెతకగా అదే ప్రాంతంలో స్మశాన వాటికలో ఉన్న వేప చెట్టుకు తాడుతో ఊరి వేసుకొని వేలాడుతూ కనిపించగా వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు సీఐ సత్యనారాయణ,తెలిపారు.ఖ

## కల్కి భగవతి భగవానుల ఆలయంలో శ్రీ శక్తి వరం కార్యక్రమం

– మహిళలకు మార్గ నిర్దేశం చేసిన శ్రీ ప్రణయ దాసాజీ



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 11:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయంలో ఈ రోజు మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ శక్తి వరం అనే కార్యక్రమాన్ని శ్రీ ప్రణయ దాసాజీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ ప్రణయ దాసాజీ మార్గ నిర్దేశనం చేస్తూ మహిళలలో దాగి ఉన్న శక్తిని జాగ్రత్తపరిచి మహిళలకు ఆరోగ్యం ఐశ్వర్యం బాంధవ్యాలకు సఖ్యత సౌభాగ్యం సవాళ్లను ఎదుర్కోవడం నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం నిర్ణయాలను తీసుకునే శక్తిని పెంపొందించుకోవడం వంటి అనేక అంశాలలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల అనుగ్రహంతో వారందరికీ మార్గ నిర్దేశం చేసి ఆనంద స్థితిని ఉన్నత చైతన్య స్థితిని మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం మహిళలు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని ఉపయోగించుకుని జీవితంలో సంతోషాన్ని అమ్మ భగవానుల అనుగ్రహంతో పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత వైద్య









**ప్రజా జ్యోతి బీర్కూర్ మే11.** బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో బిగ్ టీవీ వారి ఆధ్వర్యంలో 7 హిల్స్ హాస్పిటల్ బాన్సువాడ లైన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి అందరికీ ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి మాజీ సర్పంచ్.

## ఆలయం వద్ద చెత్తను తొలగిస్తున్న యువకులు

**ప్రజా జ్యోతీ జుక్కల్ ప్రతినిది మే 11** పెద్ద కొడప్గల్ మండలములోని సాధారణంగా వేసవి యువకులు ఆటలకు సమయం కేటాయిస్తూ ఉంటారు. కానీ పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన యువకులు మాత్రం ఆటలతోపాటు భక్తి మార్గాన్ని అనుసరిస్తున్నారు. సుమారు 40 మంది ఆదివారం ఉదయం గ్రామంలోని శివాలయం, సాయిబాబా ఆలయం పరిసరాలను శుభ్రం చేసి భక్తిని చాటుకున్నారు. అలాగే ప్రతి శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా



పారాయణం చేస్తున్నట్లు యువకులు తెలిపారు. యువకులను పలువురు అభినందిస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగిరెడ్డిపెట్,మే11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో 2010-11సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన ఒకచోట కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేర్చుకున్నారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి,నరేందర్,ఉమాదేవి రాజ్యలక్ష్మి,వెంకటరమణ వరలక్ష్మి,సుష్మ,మమత పుష్పలత దేవయ్య, వెంకట్,సీతాబాయి ప్రవీణ,సరస్వతి, ప్రవీణ్ పీఈటీ అర్చనలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన





జహీరాబాద్, మే 11( ప్రజా జ్యోతి న్యూస్ ) మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ అలాగే మన హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జహీరాబాద్ పట్టణంలోని యం ఆర్ హెచ్ ఎస్ స్కూల్ ప్రాంగణంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్ ,బీపీ, ఈసీజీ, కంటి వైద్యలు, జెనరల్ ఫిజీషేన్ డాక్టర్ లు రోగులను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే మన ఆస్పత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు మన హాస్పిటల్ వైద్య సిబ్బంది, అల్లీపూర్ జాతర నిర్వాహకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ



కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 11 మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండలంంలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-11 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని గావించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అప్పటి తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులంతా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు పాడుతూ అందరినీ అలరించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులైన ధనంజయ గౌడ్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నాగయ్య, వీరాజ్ రెడ్డి, ప్రవీణ, సుమిత్ర, యాదగిరీ, విద్యా వాలంటీర్లను శాలువాలతో సన్మానించారు. ఇందులో పూర్వ విద్యార్థులు అక్షయ్ యాదగిరి, శ్రీనివాస్, కుమార్, మంజుల, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు




కొల్చారం ప్రజా జ్యోతి: మండల కేంద్రమైన కొల్చారం లో గ్రామకంఠం లో ఉన్న దుర్గమ్మ పోచమ్మలకు ఆదివారం ఘనంగా బోనాలను సమర్పించారు. ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ అమ్మ దీవించు తల్లి అంటూ దుర్గమ్మ పోచమ్మలకు నైవేద్యంతోపాటు బోనాలను సమర్పించారు . కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్,మాజీ ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, ఉపేందర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, యాదగౌడ్,దుర్గ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రాజా గౌడ్, రాజేందర్ గౌడ్,శేఖర్ గౌడ్, కిరణ్ గౌడ్, నారా గౌడ్ ,శేఖర్ గౌడ్,పాపా గౌడ్, కిరణ్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రామా గౌడ్,శివకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్, కృష్ణ గౌడ్,ప్రతాప్ గౌడ్, క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకలకీ హాజరైన

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





జహీరాబాద్, మే 11( ప్రజా జ్యోతి న్యూస్ ) రంజోల్ శుభం కన్వెన్షన్ లో జరిగిన రంజోల్ గ్రామ వాస్తవ్యులు మాజీ యం.పి.టి.సి మొటాటి రాంరెడ్డి గారి మేన అల్లుడు మధుకర్ రెడ్డి - మిధున గార్ల వివాహ వేడుకకీ, సజ్జారావ్ పేట తాండాలో జరిగిన జాడి మల్కాపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ తనయుడు దిగంబర్-సంగీత వివాహ వేడుకకీ, పి వి ఆర్ ఫంక్షన్లలో జరిగిన జాడిమల్కాపూర్ వాస్తవ్యులు శ్రీకాంత్ రెడ్డి - అరుణ వివాహ వేడుకకు మరియు ఔరంగానగర్ వాస్తవ్యులు సిద్దప్ప కుమార్తె వివాహ వేడుకలకీ హాజరై నూతన వధూవరుల ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జమిలాలోద్దిన్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి,మాజీ యం.పి.పి గుండారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, నథానెయల్, నర్సింహా యాదవ్, ఇమామ్ పటేల్,జెట్టేప్ప మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుడికి ఆర్థిక సహాయం



కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 11 మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాళ్లంతా కలిసి చదువుకున్నారు 98ఱ- 99 ఎస్ఎస్సి బ్యాచ్ ఈమధ్య తమ తోటి మిత్రుడు మండల పరిధి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిల్లి మల్లేష్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్ర బృందం వాట్సాప్ ద్వారా గ్రూపులో చాటింగ్ చేసి ఆడపిల్లలు గల మల్లేష్ కి అండగా నిలవాలని సదుద్దేశంతో మిత్రులంతా ఒకటై వారి కుటుంబానికి ఆదివారం మల్లేష్ స్వగృహానికి వెళ్లి ఆర్థిక సాయం 55 వేల రూపాయలు నగదును మల్లేష్ భార్యకు అందజేశారు. సుమారు 26 ఏళ్ల క్రితం చదువుకున్న మిత్రుడు కోసం ఒకటిగా చేరి ఆర్థిక సాయం చేయడానికి పలువురు అభినందించారు స్నేహమంటే విందులు వినోదాలే కాదు ఆపదలో కూడా కుటుంబాలకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించిన 98ఱ- 99 10వ తరగతి బ్యాచ్ని పలువురు అభినందించారు. అమరేందర్ రెడ్డి, జి రాజు, ముస్తాక్, సిహెచ్ జగన్, రాములు, నాయక్, విశ్వనాథం, మల్లేశం, దస్తగిరి, రాజు కృష్ణ, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రాత్రి వేళల్లో మట్టి రవాణా..

- కొండాపూర్ టిజిఐసి పారిశ్రామికవాడలో జోరుగా అక్రమ మట్టి రవాణా
- యదేచ్చగా ప్రభుత్వ భూములనుంచే అక్రమంగా మట్టి రవాణా

**మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ వివరణ :** మమత లేకుండా ప్రభుత్వ భూముల నుంచి పట్టా భూముల నుంచైనా రాత్రి పగలు అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అక్రమ మట్టి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.





మనోహరాబాద్, మే 11( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ డి జి ఐ ఐ సి పారిశ్రామికవాడలో ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా యదేచ్ఛగా మట్టి దొంగలు అక్రమ రవాణా చేస్తుంటే. అధికారులు మాకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్లాట్ నెంబర్ 18 19 అందులో పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రభుత్వ భూముల నుంచి అర్ధరాత్రి పూట అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. లక్షలు గడిస్తూ అక్రమ మట్టి దొంగలుగా మారారని ప్రజలు వాపోతున్నారు. శనివారం అర్ధరాత్రి పరిశ్రమలకు అనుకూలం ఉన్న ప్రభుత్వ భూములనుంచి అనుమతులేని అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం నిద్ర మత్తు వీడకుండా మహా ప్రసన్నాలకు అలవాటు పడ్డారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# 2001-2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నంగునూరు( ప్రజా జ్యోతి ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు లో 2001 2002బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము నంగునూరు గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ(23 )సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి తండ్రి గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 2001-2002 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ మే 11( ప్రజా జ్యోతి న్యూస్ ) సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున జహీరాబాద్ టౌన్ ఆదర్శ నగర్ కాలనీ వారి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామానికి చెందిన యం. బస్వరాజు (లబ్ధిదారుడు) తనయుడు కి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవ డానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్, రంగా అరుణ్, నాగు చౌహాన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం



కొమురవెల్లి ప్రజాజ్యోతి: మదర్స్ డే సందర్భంగా ఆదివారం కొమురవెల్లి శ్రీ బండారి మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి అన్నపూర్ణ ని శాలువాతో సత్కరించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ పాల్గొన్నారు.వారు మాతృత్వ మహిమను కొనియాడుతూ, మహిళల ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం పై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

– వంగ రాజేశ్వర్ రెడ్డి





నంగునూరు (ప్రజా జ్యోతి) నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణ చారి,ఆలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి పూర్ణ కుంభం మేళ తాళాలు వేదమంత్రోచ్ఛరాణ లతో ఘనంగా స్వాగతం పలికారు.భక్తుల కులాహలం ఆధ్యాత్మిక శోభ నడుమ సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున జరిగే శ్రీ చింతల్ల రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం సంతోషం పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడు మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ.. సీతారాముల జీవితం ఆదర్శప్రాయం అని నిజాయితీ సన్మార్గానికి నిలువెత్తు నిదర్శమని అని తెలిపారు. అనంతర గ్రామ ప్రజలు నాయకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణ చారి, మాజీ ఎంపీటీసీ పుప్పాల నారాయణ, మాజీ సర్పంచులు నాయిని రవీందర్ రెడ్డి, నార్లపురం శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు,%దీ=ాాం% మండల ఉపాధ్యక్షులు అప్పల శేఖర్ యాదవ్,%దీ=ాేా% మండల ఉపాధ్యక్షులు కూచన్ విక్రమ్,%దీ=ాాం% నాయకులు పరకాల ప్రశాంత్ గౌడ్,నాగిళ్ల చంద్రశేఖర్ గౌడ్, చేర్యాల బాల్ నర్సింలు,మహేష్ చారి,రవి,నార్లపురం భాను,గట్టు మహేష్, మిట్టపల్లి బాలరాజు,కొత్వాల్ శేఖర్,ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు

## ఎంసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 447వ ర్యాంకు సాధించిన అభినవ్ రెడ్డి

**- అభినవ్ రెడ్డిని అభినందించిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు**



**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చిట్టిఘణాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు నర్సిరెడ్డి కుమారుడు అభినవ్ రెడ్డి ఆదివారం విడుదలైన ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 447 వ ర్యాంకు సాధించడం తో పలువురు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపీసీ గ్రూప్ తో ఇంటర్ పూర్తి చేసిన అభినవ్ రెడ్డి ఇంజనీరింగ్ చదవాలనే కళ ను నేడు నిజం చేసి ఏకంగా రాష్ట్ర స్తాయి ర్యాంకు నే సొంతం చేసుకున్నాడు. వివరాల్లోకి యాలాల మండలం రాఘవపూర్ అనే ఓ పల్లెటూర్లో జన్మించిన అభినవ్ రెడ్డి పల్లెటూరు నుంచి రాష్ట్ర స్థాయిలో ఆణిముత్యంగా మెరిసాడు. ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి తండ్రి తాండూర్ మండలం చిట్టి ఘణాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు నర్సిరెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు అభినవ్ రెడ్డి చిన్నప్పటినుండే చదువులో ఎంతో ఉల్లాసంగా ఉత్తేజ పూరితంగా రానిస్తూ ఉన్నత స్థాయికి చేరాలనే పట్టుదలతో ముందుకు వెళ్లాడని చెప్పారు. అదే స్థాయిలో చదువుకున్న అభినవ్ రెడ్డి ఆ లక్ష్యాన్ని నేడు నిజం చేసి ఇంజనీరింగ్ కళాశాలలో అడుగు పెట్టబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. మా బాబుకు రాష్ట్ర స్తాయిలో 447వ ర్యాంకు రావడంతో సహా ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సైతం సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు.

## ఈనెల 14 నుంచి శ్రీ వీరభద్రేశ్వరస్వామి జాతర ఉత్సవాలు



**తాండూరు మే 11ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 14 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరారెడ్డిపల్లి గ్రామ మునందు ఎంతో మహిమాన్వితమై కొలువు తీరిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయములో ప్రతి సంవత్సరం వలెనే ఈ సంవత్సరము కూడా వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమములో భాగంగా ఈ క్రింది కార్యక్రమాలు జరుపుటకు గ్రామ పెద్దలచే నిశ్చయించనైనదని ఆలయ అర్చకులు వెల్లడించారు. కార్యక్రమ వివరములు 14నస్వామివారికి ప్రత్యేక పూజలతో అభిషేకములు జరుపబడును అని చెప్పారు. మరుసటి రోజు 15న ఉదయం 5 గంటలకు స్వామివారి పల్లకిసేవ కార్యక్రమం వేద మంత్రాల సాక్షిగా జరుపబడునని చెప్పారు.ఉదయం 07-48 ని?లకు అగ్నిగుండ ప్రవేశం, తదుపరి 11-21 గంటలకు స్వాతినక్షత్రయుక్త కర్కాటక లగ్నమందు శ్రీ ఉమా మహేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరుపుటకు నిశ్చయించడం జరిగిందన్నారు. తదుపరి భక్తులకు అన్నదానము సాయంత్రం 5-21 ని?లకు శ్రీ వీరభద్రే శ్వరస్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వీరారెడ్డిపల్లి గ్రామ ప్రజలు కోరారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, మే 11(ప్రజా జ్యోతి) :** జిల్లాలో నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల సూచించారు. సోమవారం పరిగి, వికారాబాద్ లలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన వివిధ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆదివారం మధ్యాహ్నం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వివరిస్తూ మొదటగా మంత్రి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పరిగి పట్టణ కేంద్రంలో వంద పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రుల పనితీరు, సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం గావిస్తారని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఉన్నత స్థాయికి రావాలి

**- విజేతలకు బహుమతులు అందజేసిన శంకర్ యాదవ్**



**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో జరిగిన ప్రీమియర్ లీగ్ తొమ్మిదవ క్రికెట్ పోటీలు ఉత్సాహ భరితంగా సాగాయి. స్వర్గీయ శ్రీ చిన్నెలి శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన చిన్నెలి అమల, శ్రీనివాస్ యాదవ్, అరవింద్ యాదవ్, ఐశ్వర్య యాదవ్ ల సమక్షంలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఇట్టి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చెంగోలు గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి భావనోళ శంకర్ యాదవ్ పాల్గొన్నారు. ఇట్టి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందచేశారు. మొదటి స్థానాన్ని చెంగోల్ బ్లూ టీమ్ సొంతం చేసుకోగా చెంగోల్ ఎల్లో టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు మరింతగా రాణించి జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, కందుకూరి రాజ్ కుమార్, మనోహర్ యాదవ్, బంటు మల్లప్ప, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌడి రాములు యాదవ్, పోచయ్యా, సురేష్, రమేష్, వెంకట్ రెడ్డి,లాలూ, సలీం, రవి, శేఖర్, శ్రీను, నరేష్, వివేకానంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ నాయకులు



**ధారూర్ మే 11(ప్రజా జ్యోతి) :** ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామనికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పిఎసిఎస్ డైరెక్టర్ ధాం పద్మమ్మ శివకుమార్ కుమారుడు పవన్ కుమార్ వివాహానికి హాజరైన మండల బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే,వేణుగోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చెర్మెన్లు సంతోష్ కుమార్,రాములు,మాజీ సర్పంచ్ అనంతయ్య,పార్టీ నాయకులు ఎల్లప్ప, రమేష్, విజయ్, వెంకటేశం, అజాం, సలావద్దీన్, అంజిలప్ప, శ్రీనివాస్, కోట్ పల్లి లక్ష్మణ్, పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు



**- నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**- జాతర ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం**
**- ఈ నెల 30న షీడే రథోత్సవ వేడుకలు**
**- వివరాలు వెల్లడించిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి**
**- దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి శేఖర్ గౌడ్**




**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువు తీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి వచ్చే నెల జూన్ 11వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఇట్టి జాతర ఉత్సవాలు ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున మొదలై వచ్చే పౌర్ణమి వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని సమీపంలోని కర్ణాటక రాష్ట్రం తో పాటు తాండూరు కోడంగల్, ప్రాంతాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తారని చెప్పారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ముఖ్యంగా భక్తులకు మంచినీటి సౌకర్యం రాత్రి వేళలో బస చేసేందుకు ఆశ్రమంలో ఉండే భక్తులకు రక్షణగా వాలెంటర్లతోపాటు దేవాలయ పరిసర ప్రాంతాలన్నీ కవరేజ్ అయ్యేటట్లు సీసీ కెమెరాల నిఘా నిరంతరంగా ఉండేలాగున జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

అదేవిధంగా కరణ్ కోట్ పోలీసుల ద్వారా నెల రోజుల పాటు ఆలయ ప్రాంగణమంతా పోలీసుల నిఘాలో ఉంటుందన్నారు.వచ్చిన భక్తులు అమ్మవారికి బోనలతో నైవిద్యాలు సమర్పించేందుకు కొత్తగా పెళ్లైన నూతన దంపతులు, సంతానం కలగలేని దంపతులు, వివాహం కానీ యువతులు అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కులు సమర్పిస్తారు. కోరిన కోరికలు తీర్చే కొంగు భారంగా భావించే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శనం చేసుకోవడం అదృష్టంగా ఉంటుందని భక్తులు చెప్తున్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెల్లడించారు.

# జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల వెలుతున్న అక్రమ నిర్మాణాలు

**- ఫిర్యాదులు అందుతున్న అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం**
**- తూతూ మంత్రంగా నోటీసులు...చర్యలు మాత్రం శూన్యం - అక్రమ సంపాదనే ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- లక్షలు కొట్టు...అదనపు అంతస్తులు కట్టు.... అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసుకో**
**- అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు**
**- కూకట్ పల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలకు ఆర్ఘ్యం పోస్తుందే టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- అవినీతి అధికారులను...అక్రమ నిర్మాణదారులను ఆపేది ఎవరు...? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు**










**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది చేతులు తడుపుతూ నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్న అధికారులు స్పందించకపోవడంతో కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధికి తూట్లు పడుతున్నాయి. ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు చేపడుతూ జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడం లేవు. కూకట్ పల్లి డివిజన్లోని సంగీత్ నగర్, పాపారాయుడు నగర్, బాలకృష్ణ నగర్, రామారావు నగర్, ప్రగతి నగర్ ఆల్విన్ కాలనీ డివిజన్లోని ధరణి నగర్, ఫేస్ టూ, ఎల్లమ్మబండ, హైదర్ నగర్ డివిజన్లోని అడ్డగుట్ట, శ్రీనివాస కాలనీ, వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ, వెంకటేశ్వర్ నగర్ , వడ్డేపల్లి ఎంక్లేవ్ సమీపంలో, మాధవరం కాలనీ, కమలా ప్రసన్న నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధులను సైతం విస్మరించిన దాఖలాలు కూకట్ పల్లి సర్కిల్లో మాత్రమే కనిపిస్తున్నాయి .అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కనపడకపోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కూకట్ పల్లిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణదారుల వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా వివరిస్తూ అధికారుల చేతులు తడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కూకట్‌పల్లిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు విచ్చలవిడిగా అను మతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలతో స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న అభివృద్ధి నిరంతరం కుంటు పడుతూ తిరిగి చేపట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొడంగల్ మే 11 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం బాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కటై కలుసుకున్నారు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన దాదాపు 35 మంది పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు, దాదాపు 25 సంవత్సరాల క్రితం విడిపోయి మళ్లీ కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యాయులు పరస్పరం పలకరింపులతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సంబరపడ్డారు, తమ తోటి మిత్రుల ఉన్నతికి పులకించి పోయారు, అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు, పోటాపోటీగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన లింగప్ప, హెచ్. భాను ప్రకాష్, ప్రహ్లాద రావు, సత్యనారాయణ లను ఘనంగా పూలమాల, శాలువా, మెమొంటోలతో సత్కరించి పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, ప్రపంచంలో అన్నిటికన్నా మానవ సంబంధాలు గొప్పవని, వాటిలో స్నేహం అనేది వెలకట్టలేనిదని పేర్కొన్నారు, పూర్వపు విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు, పూర్వపు విద్యార్థులు జి. రామకృష్ణారెడ్డి, మోహన్. ఎ. వెంకట్, భీమయ్య, ఎం.భీమ్ రెడ్డి,వీరప్ప, శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ గురువులు చూపిన మంచి మార్గంలో పయనించడం వల్ల నేడు జీవితంలో స్థిరపడ్డామని చెప్పుకొచ్చారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్. రఫీ. వేణు. జంబులప్ప. నాగేష్. శరణమ్మ. అరుణ జ్యోతి. నర్సమ్మ. పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనది..!

**- మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**నందిగామ, మే 11(ప్రజాజ్యోతి) :** డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఆదివారం లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రాంరాజ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. డాక్టర్ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. అన్ని వ్యాధులకు ఉచిత మందులతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ లు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, బుచ్చయ్య, సాములయ్య, కాంగ్రెస్ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు..!

**సన్నబియ్యం లబ్ధిదారుని ఇంటిలో భోజనం**



**నందిగామ, మే 11 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామంలో రేషన్ షాపును ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదలు సన్న బియ్యం తినాలి అనే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అంద చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచ్ రజిత, వీరేందర్ గౌడ్, స్వాములయ్య, నరసింహ, శ్రీను, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్యా నాయక్ తాండలో ఎమ్మెల్యే చెరువుతో మంచినీటి బోరు ఏర్పాటు





**బషీరాబాద్ మే 11 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం బొజ్యానాయక్ తండలో నీటి సమస్య ఉందని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బోరు మంజూరు చేయడం జరిగింది. సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్ కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బొజ్యా నాయక్ తండావాసులకు అడిగిన వెంటనే బోర్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు నీటి సమస్య త్వరగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులచ్య, సేవ్య, గొబ్ర్య, శంకర్ కిషన్, రవి, బుజ్జి బాయ్, సుమిత్ర, లక్ష్మి, సుశీల, భాయ్, యువకులు రాము, రవి, విట్టల్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికీ సప్త హారతులు,వేద మంత్రపుష్పములు,చతుర్వేద అవదార్యములు

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### భక్తులకు అన్ని వసతులు కల్పించిన ఆలయ కమిటీ

ధర్మపురి (మే 11)ప్రజా జ్యోతి :
శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం ధర్మపురి నందు జరుగుచున్న శ్రీ నరసింహా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన ఆదివారం రోజున శ్రీ నృసింహా





జయంతి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుండి వేద పండితులు, పురోహితులు, ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో, మాన్యసూక్తంతో,రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి అభిషేకము,విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సప్త హారతులు,వేద మంత్రపుష్పములు, చతుర్వేద అవదార్యములు జరిపారు. సాయంత్రం 6 గంటలకు శ్రీస్వామి వారి స్తంబోధ్భవ కాలము విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ధర్మకర్తలు, ధర్మపురి బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా ధన్వంతరి ధనలక్ష్మి కల్యాణం

### అధిక సంఖ్యలో కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు

### అన్ని సౌకర్యాలు కలిపించిన ఆలయ కమిటీ

జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని చింతకుంట ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి





దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవముల భాగంగా నాల్గవ రోజు ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ ధన్వంతరి ధనలక్ష్మి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవము ను ఘనంగా భక్తుల నడుమ నిర్వహించారు కల్యాణ మహోత్సవం తరువాత విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు తదుపరి అన్నప్రసాదం వితరణ చేశారు ఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఉ% చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్.ధర్మకర్త భారతాల రాజసాగర్ ఆలయ అర్చకులు చిలుకముక్కునాగరాజుమరియు చిలకముక్కు విష్ణు అధ్యక్షులు పాల్ తెపు శంకర్, ధనుంజయ్, విద్యా సాగర్, గుడిసె వెంకటరాజం తవుటు రాంచంద్రం, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్రవీణ్, సింహాద్రి, శ్రీనివాస్, రమేష్, రాచందర్,సూరన్న,రఘునందన్,తదితరులు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత,వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, వోడ్నాల సునీత,దేవి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఎంత గొప్ప పిలుపు

### మాతృ దినోత్సవం సందర్భంగా అమ్మ గురించి గొప్పగా వివరించిన మల్లికార్జున దీక్షిత్

జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి



అమ్మ అనే పిలుపులోనే మాధుర్యం 'అ' అనే అక్షరం మన అక్షర మాలలో ప్రధమాక్షరం అ అనే అక్షరం కేవలం నోట్లోంచి రాదు గుండె లోతుల్లోంచి ఒక ప్రవాహంలా వచ్చే అక్షరం. మనకు ఏదయినా దెబ్బతగిలితే అమ్మ అంటాం. తల్లిని మమ్మి అని పిలిచే వాళ్ళు కూడా అమ్మ అనే అంటారు. ఇక 'మ్మ' అనే అక్షరం మనకున్న రెండు పెదవులు కలుసుకునే ముద్దాడు కుంటే పుట్టే అక్షరమే 'మ్మ'. అందుకే అమ్మ మనకు చిన్నప్పుడు లెక్కలేనంత ముద్దులతో మన మొఖాన్ని దేహాన్నిముంచెత్తుతుంది. అమ్మ ఆ మాట అంటున్నప్పుడు వళ్ళంతా ఎంతో పులకరింత కదూ మనం అమ్మ కు ఏమిచ్చినా యివ్వకపోయినా మనం ఎప్పుడు బాగుండాలని నిండు నూరేండ్లు అష్టైశ్వర్యలతో సుఖంగా జీవించాలని కోరుకునే ఏకైక వ్యక్తి ఈ ప్రపంచంలో కేవలం అమ్మ మాత్రమేమనకి ఏ సహాయం కావాలన్నా మొదటగా గుర్తుకొచ్చేది కేవలం అమ్మ మాత్రమే. మన జీవిత ప్రధమాంకంలో మనకు అమ్మ మాత్రమే సర్వస్వం అమ్మ లేనిదే నిమిషమైన గడవనిరోజులవి అమ్మ ఒడి అమ్మ ముద్ద అమ్మ వంట అమ్మ చెప్పిన చదువు అమ్మ చేసిన హితబోధ మన ఇష్టాన్ని తెలుసుకుని ఎంత కష్టమైన మన సంతోషం కోసం తను చేసే పనులు, మనంఅన్నితెలుసుకోవాలని,తప్పుడు మార్గంలో పయనించకూడదని అమ్మ పడే కష్టం,కేవలంమనకోసమే కాకుండా మన పిల్లలకు కూడా తన తన శ్రమని దానం చేసే వ్యక్తి కేవలం అమ్మ మాత్రమేఆడపిల్లగా పుట్టడం అదృష్టమైతే అమ్మ గా మారడానికి తాను పడే కష్టాలు వర్ణణాతీతం అని మనం అనుకుంటాం కాని అమ్మ ఆలా అనుకోదు అవన్నీ తనకి దేవుడు ప్రసాదించిన వరాలుగా భావించి అమ్మ గా మారడంతో తన జన్మ సార్ధకం అనుకునేదే అమ్మ.

## ఏడాదిన్నర కాలంలో అన్ని శాఖల్లో కలిపి 56 వేలకు పైగా ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేశాం

### ఏన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం: మంత్రి రాజనర్సింహ

ధర్మపురి (మే11)ప్రజాజ్యోతి :
జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి నవరాత్రోత్సవాల్లో బాగంగా ఆదివారం రోజున



నిర్వహించిన స్వామి వారి జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రభుత్వ విప్- ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం జయంతి సందర్భంగా ఆలయంలోని యాగశాలలో నిర్వహించిన నరసింహ హెూమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి నిర్మాణానికి అప్పటి పాలకులు పరిపాలన అనుమతులు మాత్రమే తీసుకువచ్చారని,పూర్తిస్థాయిలో నిధులు కేటాయింపు,సిబ్బంది నియామకం,చేపట్టలేదని ఫర్నిచర్,వైద్య పరికరాలకు సంబంధించిన నిధులను కేటాయించలేదని దాంతో ఆస్పత్రి ప్రజలకు అందుబాటులో రాలేదనీ,గత ప్రభుత్వంలో జగిత్యాల జిల్లాలో మెడికల్ కాలేజ్ మంజూరుతో పాటు,పలు ఆసుపత్రుల ఏర్పాటుకు అనుమతులు మాత్రమే తీసుకొచ్చారు కానీ పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకంతో,వైద్య పరికరాలను ఏర్పాటు చేయడంతో విఫలమయ్యారని,గత ఏడాది లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి మంత్రి రాజనర్సింహ వచ్చినప్పుడు ధర్మపురి పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రి సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని,మాత శిశు ఆసుపత్రి కాంట్రాక్టర్లకు బిల్లులు రాక ఇబ్బందులు



పడుతున్నారని మంత్రి దృష్టికి తాను తీసుకెళ్లగా,తక్షణమే నిధులను కేటాయించారని,త్వరలో ఫర్నిచర్ కు సంబంధించిన కోటి 50 లక్షల నిధులు మంజూరుతోపాటు, సిబ్బంది నియామకం చేపట్టివెంటనే ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని,ధర్మపురి నియోజకవర్గంలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయడానికి పాశిగాం సమీపంలో 200 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉ ందని,అక్కడ ట్రామా సెంటర్ ఏర్పాటు చేసేలా మంత్రి చొరవ చూపాలని కోరారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, మెడికల్,నర్సింగ్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు,త్వరలో ఖాళీలను భర్తీ చేస్తామని,వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది నియామకంతో పాటు అన్ని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే ప్రస్తుత లక్ష్యమనీ,గత ప్రభుత్వంలో ఆసుపత్రులను ఏర్పాటు చేసి సిబ్బందిని నియామకం చేయకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆసుపత్రికి,హెచ్ఆర్ సిబ్బందికి మధ్య అవగాహన లేకపోవడంతో ఆసుపత్రుల నిర్వహణ ఇబ్బందిగా మారిందని,రాష్ట్రం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో అన్ని శాఖల్లో కలిపి 56 వేలకు పైగా ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేయడం జరిగిందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని,ముప్పై ఏళ్లకు పైగా పెండింగ్లో ఉన్న ఎస్సీ కుల వర్గీకరణ అంశాన్ని ఒక విమర్శ కూడా లేకుండా పూర్తి చేయడం జరిగిందని,రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అవసరం మేరకు ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నామని,గోల్డెన్ అవర్ లో పేషెంట్ ను ఆసుపత్రికి చేరెచ్చేలా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని,రాష్ట్రంలో మొదటి దశలో 24 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురుపేద యువతుల పెళ్ళిళ్ళకి సత్యసాయి సేవ సమితి చేయూత

జగిత్యాల, మే11,ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని సత్య సాయి సేవ సమితి వారిచే ముగ్గురు పేదల పెళ్లికి చేయూత అందించారు వివరల్లోకి వెళ్లితే జగిత్యాల



జిల్లాలోని రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన "పేరూరి నాగభూషణం - శంకరమ్మ" గారి కూతురు "శ్రీ చందన"కు అలాగే లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామానికి చెందిన "గుగ్గిల్ల సతీష్ చారి - సత్తవ్వ" గారి కూతురు "శివప్రియ"కు కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన "అంకం సంధ్యారాణి - కీ.శే. శ్రీనివాస్" గారి కూతురు "సోనీ"లకు వీరి ముగ్గురు పేద యువతిల వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు జగిత్యాల సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, జగిత్యాల సత్య సాయి సమితి వారు స్పందించి సహాయం చేయడం జరిగింది అని అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవాసమితి,జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు కొత్త ప్రతాప్ - సంధ్యారాణి ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు మొత్తం 45,000 రూపాయల విలువ గల (ఒక్కొక్కరికి 15,000 రూపాయల విలువ) బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25 కేజీ ల బియ్యం ను ఒక్కొక్కరికి ఆదివారం రోజున అందచేశారు. భక్తులు కొత్త ప్రతాప్ - సంధ్యారాణి వారి 50 వ పెళ్ళిరోజు జరుపుకుంటున్న (గోల్డెన్ జూబిలీ) ఈ సంవత్సరంలో 9 మంది బీద అమ్మాయిల పెళ్ళిలకి సహకరంచడానికి ముందుకు వచ్చారు, ఇలాంటి గొప్ప సంకల్పాన్ని చేసుకొని పేదలకు అండగా నిలుస్తున్న వీరిని సంస్థ తరపున స్వామివారి చిరు కానుకతో సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ , నలమాస్ రాజశేఖర్, మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ , బట్టు శ్రీలత, జిల్లా లక్ష్మి, వూటూరి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పదమే శిఖరం కంటే ఎత్తైనది

### పుల్లూరి/మార విజయలక్ష్మి రచయిత్రి

జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి:
మాతృ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన రచయిత్రి పుల్లూరి విజయలక్ష్మీ అమ్మగురించి వివరిస్తూ అమ్మ ఓ



మరుమల్లియ పువ్వు. ఓ సిరివెన్నెల నవ్వు.అమ్మ ఓ మురిపాల కొమ్మ. మనందరికీ ముద్దులతోనే ముద్దలు పెడుతూ కడుపు నింపేది అమ్మ.అమ్మ మనసు మంచు కంటే చల్లనిది మరువం కంటే పరిమళమైనది. శిఖరం కంటే తన మనసే ఎత్తైనది. సముద్రం కంటే విశాలమైనది. ఆకాశం కంటే నిర్మలమైనది. అందుకే.. అమ్మంటే ఎవరో కాదు. నీ జీవన గమనానికి మరో బ్రహ్మ...[illegible]వ మాసాలు మోయడమే కాకుండా, నరనరాలు తననిం[illegible]ండి పీల్చి పిప్పి చేసినా... నిన్ను తన గర్భభంలో భరించటమే కాకుండా, నీవున్నంత వరకు నీ కష్టంలోను, సుఖసంతోషాల్లోనుతోడు నీడై ఆసరాయై, నీకో భద్రతయై, అనురాగదేవతయై, నీకెన్ని అవమానాలుజరిగినా,నీహొతప్పులను సైతం తన కడుపులో దాచుకుంటూనీ తప్పులన్ని సరిదిద్దుతూ నీకు తొలి గురువై, నిన్ను నింగికే నిచ్చెనలేసేంత ఎదిగేందుకు ఎంతో కృషి చేస్తూ నీ ఆలనలోను, పాలనలోను సర్వం తానై ఉండి నిలుస్తుంది అమ్మ. నిన్ను ఒక్క క్షణం కూడా వీడకుండా నీకుకంటికి[illegible]పలాగా[illegible]ంటూ,[illegible]ను ఉన్నన్ని రోజులు నిన్ను రక్షిస్తూ తానే ఓ[illegible]క్షణ కవచమై ఉంటూ నీ చుట్టూ కంచెలా ఉంటూ నీ జీవిత పూలతోటకి తానో తోటమాలిఅవుతుంది. హొపిల్లవేళలా[illegible]లంబనతో, [illegible]రిపెంగా చూస్తూనేనిన్ను తన కంటి పాపల్లే కాపాడుతూ నీ నవ్వులో నవ్వుగా[illegible]ంటూ, నీ ఆటల్లో నీకు తానే ఓ బొమ్మగా మారుతూ నిన్ను అబ్బురపరుస్తుంది. నీకై పరితపిస్తూ నిన్ను ఎదగడానికి తన[illegible]ంచప్రాణాలన్నీ నీపైనే పెట్టిన, అందరిలో నిన్ను ఓ రాజులా ఊహిస్తు, తన ఆశల, ఆశయాలని నీలోనే చూసుకుంటూ, తన కలలకి ప్రతి రూపంగా నిన్ను నిలపాలని నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి అమ్మ అనే పదానికి ముచ్చట తెస్తుంది. నిస్వార్థానికి చిహ్నంగా నిలిచి అమ్మ ప్రత్యక్ష దైవం అనే నానుడిని నిజం చేస్తుంది. పండు వెన్నెలంత చల్లగా తన హృదిని పరిచి పదిలంగా చూసుకుంటుంది. [illegible]అమ్మ చేతి స్పర్శలో కోటి వెన్నెలల చల్లదనం. అమ్మ మనకు చేసిన సేవకు తీర్చము ఏ రుసుము, ఎంతటి రుణము. అమ్మ కుహ[illegible]సేవ చేసి తరిద్దాం. అమ్మ మనసు కష్టపడకుండా ఉండి అమ్మ రుణం తీర్చుకుందాం. [illegible]మ్మ కంటికి చెమ్మ తగిలేలా నడుచుకోకు. అమ్మ మదిలో రాతిగా నిలిచిపోకు. అమ్మ చేత ఎన్నో సేవలందుకున్న మన మనిషి మాత్రం, అమ్మకు సుస్తీ చేస్తే మనం మాత్రం కుస్తీలు పడటమే కాకుండా మనిషి నైజం, మనీషి నైజం రెండు బహిర్గతమై అమ్మ మనోవేదనకి మనమేకారణమవడం కడు దుర్లభం. ఇంత మన కొరకు పాటు పడుతున్న అమ్మను ఎప్పుడు కూడా కష్ట పెట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుందాం



విజయలక్ష్మి మార/పుల్లూరి
రచయిత్రి , జగిత్యాల
95333 33191

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జమ్మికుంట, మే11( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా,



మృతుల కుటుంబాలను, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న- సదానందం ఆదివారం పరామర్శించారు.. బోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులు అర్పించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ, బోగ రాములు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, కోడెపాక దుర్గ ప్రసన్న అతి చిన్న వయసులోనే కరెంట్ షాక్ కు గురై మృతి చెందడం చాలా బాధాకరమని, ఆ కుటుంబాలకు తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, మ్యాకమల్ల అశోక్, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజ రెడ్డి, ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని, తాళ్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు..

## తోటి విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

కొనరావుపేట:మే. 11(ప్రజా జ్యోతి)
మండలం లోని సుద్దాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదివిన 2004 - 05 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తన తోటి విద్యార్థిని పల్లిమక్త గ్రామానికి చెందిన మామిడి కవిత, భర్త మామిడి శ్రీనివాస్ గత కొన్ని రోజుల






క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమార్తెలు గ్రీష్మ ప్రియ, సాయి దీక్షిత ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇద్దరు కుమార్తెలను చదివించడానికి ఇబ్బందులు పడుతున్నారని, తెలుసుకొని తోటి విద్యార్థులు 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తన కుమార్తెలు చదువులో ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులు పొందాలని, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తోటి విద్యార్థులు ఎవరు ఇబ్బందుల్లో ఉన్న వారికి స్నేహితులుగా అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగమేళా

చొప్పదండి, మే 11 (ప్రజా జ్యోతి): ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈనెల 14న చొప్పదండిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024, 2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న ఎంపీసీ, సి ఇ సి, బైపిసి, ఒకేషనల్ కోర్సు ల్లో 750 వరకు పైన మార్కులు సాధించి ఉండాలన్నారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగంతో పాటు డిగ్రీ చదివే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు ఎస్ఎస్సి, ఇంటర్, ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తెచ్చుకోవాలని సూచించారు.

## వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు

చొప్పదండి, మే 11 (ప్రజా జ్యోతి):
చొప్పదండి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా క్లబ్ ఫౌండర్ గుర్రం సంజీవరెడ్డి, హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి, అధ్యక్షుడిగా తాటిపల్లిఅంజయ్య, ఉపాధ్యక్షులుగాయెలిగేటి సురేష్, మల్లేశం ప్రధాన కార్యదర్శిగా దండె లింగన్న, జాయింట్ సెక్రటరీగా దండె సత్యానందం,తిరుపతి,రమేశ్,కోశాధికారిగా దూస రాము ప్రచార కార్యదర్శిగా కిషన్ కార్యవర్గ సభ్యులుగా పిట్టల లచ్చన్న, దుంపేటి వెంకటేశం, కాసం శ్రీనివాస్, మంచికట్ల విఠల్, సంబోజి రాజేష్, తొడుపునూరి లక్ష్మయ్య, చంద్రారెడ్డి, యామ పోచమల్లయ్య, యెన్నం లహరి,బొల్లం సాంబమూర్తి, యెలిగేటి నాగరాజు,ముఖ్య సలహాదారులుగా గుర్రంహన్మంతరెడ్డి గుర్రం మల్లారెడ్డి కొల్లూరిఆనందం,వడ్లూరిలచ్చయ్య,పెరుమండ్లగంగయ్య సామల రాజు,చీకట్ల కుమార్ ఎన్నికైనారు.



## పిఓకు సమ్మె నోటీస్ అందజేసిన టియుసిఐ


టేకులపల్లి, మే11,(ప్రజాజ్యోతి): ఇల్లందు ఏరియా టేకులపల్లి మండలం కేటీకే పిఓ గోవిందరావుకు టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం మే 24 జరిగే సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా మే 20న జరిగే సమ్మెలో బొగ్గు రవాణాచేసే టిప్పర్ డ్రైవర్లు, ఇల్లందు,



కొత్తగూడెం, సవభారత్, బిపిఎల్ తదితర బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న కార్మికులు సమ్మెలో పాల్గొంటారని పిఓకు తెలియజేసి వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కార్, యాక్సిడెంట్లకు డ్రైవర్లని దోషులుగా చేస్తుందన్నారు. మోటార్ హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని తెచ్చి డ్రైవర్లకు కఠినమీద కుసుకు లేకుండా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మే 20న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని కేటీపి టిప్పర్ డ్రైవర్లకు పిలుపునిచ్చారు. బొగ్గు టిప్పర్ల యూనియన్ ప్రెసిడెంట్ నల్లవెల్లి నరసింహారావుకు సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. వారు ఈ సమ్మెకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మదార్ పాల్గొన్నారు.

## పాలిసెట్‌కి సర్వం సిద్ధం

భద్రాచలం టౌన్, మే 11, (ప్రజాజ్యోతి): మే 13వ పాలిసెట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ భద్రాచలం ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్ కే. జాన్ మిల్టన్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్(4801), ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సైన్స్ బ్లాక్(4807) రెండు సెంటర్లలో 719 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కేంద్రాలకు ఒక గంట ముందుగానే అభ్యర్థులు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సెంటర్ లోకి అనుమతి ఇస్తామని, పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన సెంటర్ లోనికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్, హెచ్. బి. పెన్సిల్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, వాచ్, మొబైల్స్, పర్సులు,షూస్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించేది లేదని చెప్పారు. హాల్ టికెట్ పై ఫోటోలు స్పష్టంగా లేని అభ్యర్థులు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా తమ ఫోటోలను ధ్రువీకరించుకోవాలని తెలిపారు.



## లచ్చగూడెంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

### హాజరైన సంజీవ్ నాయక్

ఇల్లందు, మే 11, (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఆదివారం గంగమ్మ తల్లి విగ్రహ





ప్రతిష్ఠకు బిఆర్ఎస్ నాయకుడు, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, స్థానిక నాయకుడు యుగేందర్, కుంజ కృష్ణ, ఆలెం వెంకటేశ్వర్లు, ఈసం సీతారాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ(రూరల్), మే 11,(ప్రజా జ్యోతి): కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం





భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండి, జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహనపూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు దాతలు సామినేని రమేష్-లక్ష్మీకుమారి, అత్తులూరి రాంబాబు-ధనలక్ష్మి, మరకల నరసింహారెడ్డి-రాధ, తిరుమలాచారి-లక్ష్మి (శ్రీ వేణు-రేఖ భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు.

# ఆదివాసి విద్య కుసుమం జ్యోతిర్మయి

### 'విద్యా జ్యోతి' ర్యాలికి అభినందనల వెల్లువ

భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి : ఏజెన్సీ మారు మూల ప్రాంతమైన చర్లలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సంపాదించిన ఆదివాసి విద్య కుసుమం ఈసం జ్యోతిర్మయి కి అభినందనల వెల్లువ కొనసాగుతుంది. పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఈసం అనంతయ్య జగన్మోహిని ల కుమార్తె అయిన జ్యోతిర్మయి మొదటి నుండి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్, డిగ్రీ లను పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేయడంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీలోనే ఫిజిక్స్ పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తో పాటు భద్రాచలం ఏజెన్సీకే విద్యా జ్యోతి గా నిలిచారు. ఆదివాసి కుటుంబంలో జన్మించిన జ్యోతిర్మయి చిన్ననాటి నుండే తన కలను సాకారం చేసుకునేందుకు విద్యనే ప్రధాన ఆయుధంగా చేసుకొని తండ్రి అనంతయ్య సలహాలు సూచనలతో పాటు తల్లి జగన్మోహిని ప్రోత్సాహంతో నిరంతరం విద్య పైనే దృష్టి సారిస్తూ నేడు డాక్టరేట్ సాధించి విద్యకు పేదరికం అడ్డురాదని నిరూపించారు.

ఫిజిక్స్ విభాగంలో పీహెచ్ డి పూర్తి చేసి



డాక్టరేట్ సాధించిన జ్యోతిర్మయిని భద్రాచలంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు పలురు ప్రముఖులు అభినందించి సత్కరిస్తున్నారు. ఆదివారం ప్రభా శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ జీవన్ శంకర్రావు పట్టణంలోని భగవాన్ సూపర్ మార్కెట్ ఆవరణలో జ్యోతిర్మయిని ఘనంగా సన్మానించి ఆమె తల్లిదండ్రులైన అనంతయ్య జగన్మోహినిలను సత్కరించారు. ఈ సందర్భంగా జీవన్ శంకర్రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్య ను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసిన ఆదివాసి విద్య ఆణిముత్యం జ్యోతిర్మయి అని కొని ఆడారు. ఆడపిల్లలకు అవకాశం కలిపిస్తే సాధించలేనిది ఏమీ లేదని జ్యోతిర్మయి మరోసారి నిరూపించారని అన్నారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహించే వారికి 24 గంటలు 365 రోజులు పని ఒత్తిడి అధికంగా ఉండటంతో కుటుంబానికి సమయం పూర్తిస్థాయిలో కేటాయించే అవకాశం తక్కువగా ఉంటుందని అయినప్పటికీ అనంతయ్య తన కుమార్తెను ఉన్నత స్థాయిలో చూడాలని లక్ష్యంతో తనకు కావలసిన సలహాలు సూచనలు అందిస్తూ ప్రోత్సహించారని తల్లి జగన్మోహిని సైతం అనునిత్యం కూతురుకి కావలసిన సహకారాన్ని అందిస్తూ జ్యోతిర్మయి విజయంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా జ్యోతిర్మయి వంటి విద్యావేత్తలను సన్మానించడం గర్వకారణమని, జ్యోతిర్మయి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి భద్రాచలం ఏజెన్సీకి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ కవి ప్రసాద్ పాల్గొని జ్యోతిర్మయిని అభినందించారు.

## ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ర్యాంకుల మోత

భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ర్యాంకుల మోత మోగించి, ప్రభంజనం సృష్టించి రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. లిటిల్ ఫ్లవర్స్



విద్యార్థులైన ఎంపీసీ విభాగం లో గుడుమను జ్యోత్స్న ప్రియ (2524ఈ 06237) 5955 ర్యాంక్, మొహమ్మద్ సన తబస్సుమ్ (2525జె01028) 7283 ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని (2522ఈ03005) 10067 ర్యాంక్ కపుర జాహ్నవి 2526హె 05173) 12976 ర్యాంక్, బాజీ మెక్షిత (2521 హెచ్ 05090) 14998 ర్యాంక్, తలజుట్ల ఎస్ ఎస్ హెచ్ వంశీ ధర్ (2522 కె 02051) 15908 ర్యాంక్ సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా బైపీసీ విభాగం లో ఒంటెద్దు గ్లోరీ (2511 హెచ్ 06440) 8994 ర్యాంకు, కుంజా సాయి పూజిత (2511 హెచ్ 01067) 12673, దాసరి ప్రావిక(2513 జె 01104) 17611 ర్యాంక్ సాధించి సత్తా చాటారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 468 మార్కులు తోపాటు బైపీసీ విభాగంలో 438 మార్కులు సాధించి సత్తా చాటిన విషయం తెలిసిందే ద్వితీయ సంవత్సర ఫలితాలలో 993 మార్కులు సాధించి రాష్ట్రంలోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ సంస్థలు ఎంసెట్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి రమేష్ బాబు, మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబులు మెమెంటో అందజేసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు 60 మందికి పైగా ఎంసెట్ లో అర్హతను సాధించారని అన్నారు. అదేవిధంగా ఇంటర్, ఎంసెట్, మెయిన్స్ లోను ఉత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ వెల్లడి ఫలితాలలో ర్యాంకులు మోత మోగించడం గర్వకారణమని అన్నారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తోటమళ్ల సురేష్ బాబుకు జాతీయ పురస్కారం

భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ



పురస్కారం లభించింది . ఏలూరులో మే 10 ,11 తేదీలలో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితీ సంబరాలలో సురేష్ బాబు తన కవితా గళం వినిపించారు . ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ , శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ లు ఈ సందర్భంగా సురేష్‌బాబుకు కవిరత్న జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించి జ్ఞాపిక , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్ బాబు ను చర్ల మండల విద్యాధికారి , తేగడ హై స్కూలు ప్రధానోపాధ్యాయుడు పీవీ రమణ అభినందించారు .

## ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణా తరగతులు

### జిల్లా స్థాయి శిక్షణ తరగతులు తొలి విడత 13 నుంచి ప్రారంభం

### ఈ నెల 17 వరకు కొనసాగింపు

### 12న సంసిద్ధత సమావేశం

### ఐదు అంశాలపై శిక్షణ

### ఎవరికీ మినహాయింపు లేదు

### ఖమ్మం జిల్లా విద్యా శాఖాధికారి సామినేని సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక జిల్లాలోని ఉపాధ్యాయులకు వేసవి శిక్షణా తరగతులు, జిల్లా స్థాయి శిబిరాలు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇవి ఈ నెల 17 వరకు కొనసాగుతాయి. రెండవ దశ తరగతులు 20 నుంచి, మూడవ దశ తరగతులు 27 నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులు చొప్పున నిర్వహించే ఈ శిక్షణా తరగతులు మూడు విడతలుగా, మూడు వారాల పాటు జరుగ నున్నాయి. ఇందుకు సంబంధించి జిల్లా విద్యా శాఖ కార్యాచరణ ప్రణాళికను, షెడ్యూల్ను సిద్ధం చేసింది. మొదటి విడత 13 నుంచి 17 వరకు ఉపాధ్యాయులు మొదటి విడత జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందులో ఎస్.ఎ %-% ఇంగ్లీష్- 326 ఎస్.ఎ గణితం %-% 453 ఎస్.ఎ సోషల్- 436 సబ్జెక్టుల టీ చర్స్, మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు %-% 168 ఏఠ మండలానికి (తెలుగు -2, ఇంగ్లీషు -2, గణితము-2 %ఆ% పరిసరాల విజ్ఞానం-2 ), స్పెషల్ ఎడ్యుకేషన్ టీ చర్స్, ఐఆర్పీలు- 62 పాల్గొనాల్సి ఉంటుంది.మొదటి బ్యాచ్ కి మమతా రోడ్డు లోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రములో తరగతులు జరుగనున్నాయి.12న సంసిద్ధత సమావేశం ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు అనగా ఈ నెల 12న కోర్సుల కో ఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్స్ తో సంసిద్ధత సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో, తరగతులకు తగిన ఏర్పాట్లు చేసుకోవడం, తరగతుల సక్రమంగా నిర్వహణ కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం తదితర విషయాలను చర్చించనున్నారు. ఇందులో, ఆయా కోర్సుల కో ఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొంటారు. శిక్షణ తరగతులలో అంశాలు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ తరగతుల్లో పలు అంశాలు బోధించనున్నారు. కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ తదితర విషయాలు ఉన్నాయి.ఎవరికీ మినహాయింపు లేదు.డీఈఓ సామినేని సత్యనారాయణ ఈ నెల 13 నుంచి ఉపాధ్యాయులకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి.షెడ్యూల్ ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు పాల్గొనాలి. ప్రతి రోజు ఉద యం 9.30 గంటల లోపు ట్రైనింగ్ సెంటర్కు చేరు కోవాలి. కేంద్రంలోని కోర్సు డైరెక్టర్ కు రిపోర్ట్ చే యాలి. ప్రతి ఉపాధ్యాయుడు ఉదయము, సాయంత్రము తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్లికేషన్ నందు జియో టాగ్ ఆప్షన్ హాజరు నమోదు చేయవలసి ఉంటుంది. వర్కింగ్ లంచ్, స్నాక్స్,టీ అందజేయ బడతాయి . శిక్షణ విజయవంతముగా పూర్తిచేసిన ఉపాధ్యాయులు ఆప్షన్ సర్టిఫికెట్ డౌన్ లోడ్ చేసుకొని సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలసి వుంటుంది. ఈ శిక్షణల నుండి ఎవరికీ మినహాయింపు లేదని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ వెల్లడించారు.

## అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్మించాలి

### సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం

పాల్వంచ(రూరల్), మే 11, (ప్రజా జ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర





అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం అన్నారు. గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం,ఒడ్డుగూడెం, నారాయణరావుపేట,నాగారం, జగన్నాధపురం, బసవతారక కాలనీ, సోములు గూడెం,లక్ష్మీదేవి పల్లి, రేగుల గూడెం, తుమ్మలగూడెం, ఉలవనూరు, మందెరికలపాడు, మొండి కట్ట, కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

### బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావులేకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పుల చేర్పుల వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య గ్రామీణ ప్రజల, రైతుల సమస్యల పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణ భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డుల మార్పు, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులోనమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎల్. గోవిందాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (69) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు.భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కలకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులు భూ సమస్యలకు సంబంధించి 200 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్, మధిర మండల తహసీల్దార్లు ఏ. పున్నంచందర్, రాంబాబు, ఆర్ఐ లు మైథిలి, నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉంది..

### లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత వట్టి కొండ శ్రీనివాసరావు

తల్లాడ, మే 12 ( ప్రజా జ్యోతి న్యూస్): జన్మభూమికి, స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉందని లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత, అన్నారుగూడెం గ్రామానికి చెందిన వట్టికొండ శ్రీనివాసరావు అన్నారు. హైదరాబాదులో ప్రముఖ కాంట్రాక్టర్ గా ఉంటున్న శ్రీనివాసరావు ఆదివారం అన్నారు గూడెం గ్రామంలో జరిగే యలమంచి



వెంకటయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం కావడంతో స్నేహితుని కుమారుని వివాహానికి హాజరైనట్లు తెలిపారు. గ్రామంలో సాయిబాబా దేవాలయానికి, అంకమ్మ మహాలక్ష్మమ్మ దేవాలయానికి లక్ష చొప్పున రెండు లక్షల రూపాయలు అందించినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా తన వంతు సహాయంగా గ్రామ ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి ఆప్యాయంగా పలకరించారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్

భద్రాచలం టౌన్,మే 11(ప్రజాజ్యోతి):
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. భద్రాచల పట్టణ సిఐటియు



పట్టణ కమిటీ సమావేశం ఎస్ అజయ్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ బండారు చందర్రావు భవన్ జరిగింది. ఈ దేశవ్యాప్త సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభం చేస్తూ కార్మిక ఉద్యోగులను దెబ్బతీస్తోందని, ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పని గంటలను పెంచుతోందని జీతాలు తగ్గిస్తుందని కార్మికులకు ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను తీసివేస్తోందని అన్నారు. కావున కార్మికులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 20వ తేదీ స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రదర్శన ఉంటుందని అందులో కార్మికులు ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, ఎన్ వెంకటలక్ష్మి, పి శివకుమారి, యు రమా, చంటి, ఎన్ సంతోష్, టీ ముత్తయ్య, జె ప్రసాద్, అప్పారి రాము, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుడా నీకు వందనం..!

### మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ

టేకులపల్లి, మే11,ప్రజాజ్యోతి:
మండల కేంద్రంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం





నుండి బోడు ఎక్స్ రోడ్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన అమరుడైన గిరిజన బిడ్డ మురళి నాయక్ అతని పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. కుటుంబానికి 2 కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని భారత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాల్ సింగ్ నాయక్ ,టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు హత్తి రామ్ నాయక్, బిజెపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుణ్య నాయక్ , బిఎస్ఎన్ఎల్ డి ఈ బానోత్ సక్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుగా వెంకటేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలూ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, మంగీలాల్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మురళి నాయక్ అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి..

మురళీనాయక్ పార్థివదే హానికి నివాళులర్పించ డానికి వచ్చిన మంత్రి లోకేశ్, మురళి నాయక్, కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు లోకేశ్ అన్నారు.గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కొనసాగనున్న సింధూ జలాల ఒప్పందం రద్దు

సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు నిర్ణయం కొనసాగుతుందని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంపై కాల్పుల విరమణ సమయంలో ఎటువంటి ముందస్తు లేదా అనంతర షరతులు లేవని స్పష్టం చేశాయి. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ వివరణ ఇచ్చింది.గత కొన్ని రోజులుగా భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులకు శనివారం తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ మేరకు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది.ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంఓకు ఫోన్ చేసిందని చెప్పారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారని వెల్లడించారు. శనివారం సాయంత్రం 5గంటల నుంచి సీజ్ ఫైర్ అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుందని చెప్పారు. మే 12న భారత్, పాక్ డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతాయని వెల్లడించారు.సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి.

# జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయి చర్చ జరగాలి

### -రాష్ట్రాల వారిగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలి -తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు
### -బెంగుళూర్ లో దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం

బెంగుళూర్,మే 11(ప్రజాజ్యోతి):
వివిధ రాష్ట్రాలలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై






జాతీయ స్థాయిలో చర్చ జరగాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రాల వారీగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలని, తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బెంగుళూర్ లో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) దక్షిణ ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టు సంఘాల సమావేశంలో మామిడి సోమయ్య ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో సహా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఫలితంగా దాదాపు అన్ని రాష్ట్రాలలో 80 శాతం మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో సహా చాలా రాష్ట్రాలలో జర్నలిస్టులకు కనీస రక్షణ కరువైందని, జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఆరోగ్య భద్రత లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు వంటి చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాల ఐక్య కూటమితో ఛలో ఢిల్లీ ఆందోళనకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఐఎఫ్ డబ్ల్యూజే దక్షిణాది ప్రాంత కన్వీనర్ కె.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కేరళ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, కృష్ణన్, చెక్కుట్టి, భూపతి(తమిళ నాడు), ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుశించుకుపోతున్న శెనెగకుంట..!!?

- మండలకేంద్రంలో యథేచ్ఛగా కబ్జాల పర్వం
- రూ.కోట్ల విలువైన భూమిపై డేగల కన్ను
- అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..?
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు..!
- తక్షణమే చర్యలు తీసుకోవాలి..
- శెనగకుంట కబ్జాలపై కదలికలేని అధికారులు
- అదే అదనుగా పాగా వేస్తున్న కబ్జారాయుళ్లు

కూసుమంచి మే 11 ప్రజా జ్యోతి
కూసుమంచి మండలకేంద్రంలోని శెనెగకుంట రోజురోజుకూ కుశించుకుని పోతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. శెనెగకుంట నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వెనుక ఆంతర్యమేందో అర్థం కాని, అంతుపట్టని విషయం. ఇంతజరుగుతున్న క్రమంలో ఇటీవల కాలంలో మండలకేంద్రంలో పేరుపొందిన వ్యాపారి సుమారు 30 గుంటల శెనెగకుంట భూమి ఆక్రమించాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూ యజమాని భూమి సర్వే చేసి ఆక్రమించిన భూమి వదిలేసి హద్దులు గుర్తించారు. మండలకేంద్రంలో పేరు పొందిన వ్యక్తి తననెవరూ ఏమీ చేయలేరని, అధికారులు గుర్తించిన హద్దు రాళ్లను పెకిలించి తీసిపారేసి, మరలా తాను ఎంతవరకైతే ఆక్రమించదలచాడో అక్కడే రాళ్లు పాతించాడు. దీంతో స్థానిక ప్రజలు శెనెగకుంట ఆక్రమణలు తొలగించి, హద్దులు గుర్తించి, కబ్జాకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను, మంత్రి పొంగులేటిని కోరుతున్నారు.

### తహసీల్దార్ వివరణ:




ఖమ్మం, సూర్యాపేట ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చిన్న కుంట. ఈ కుంట విస్తీర్ణం రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 201లో 37 ఎకరాల, 15 గుంటలు. ప్రస్తుతం ఈ కుంట విస్తీర్ణం 20 నుంచి 22 ఎకరాలు కూడా ఉండదంటే నమ్మాలి. ఈ కుంట ఆనుకుని ఉన్న రైతులు, తమ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ కుంటలో గత పదిహేను సంవత్సరాలుగా ఏడాదికి కొంత, ఏడాదికి కొంత ఆక్రమించుకుంటూ వచ్చారనేది వాస్తవం. మరి ఇంత జరుతుగున్నా నీటిపారుదల శాఖ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ శెనెగకుంట కబ్జాలపై తహసీల్దార్ కరుణ శ్రీని వివరణ కోరగా శెనెగకుంట విషయంలో మా సిబ్బంది రెవెన్యూ హద్దులు గుర్తించాం. ఇంకా కొంత తేల్చాల్సి ఉంది. నీరు ఉండడంవల్ల వెళ్లలేక పోయాం. నీటి పారుదలశాఖ అధికారులు ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంకు లెవెల్) ఎక్కడవరకు తేల్చితే.ఆ ప్రకారం రెవెన్యూ హద్దులలోకి ఎవరైనా, ఎంతటివారైనా ఉంటే వెంటనే స్వాధీనం చేసుకుంటాం. ఎఫ్టీఎల్ పరిధి తేల్చేటప్పుడు సంబంధిత అధికారులతో సంయమనం చేసుకుని కబ్జాలను నివారిస్తాం అని తెలిపారు.

## అఖిలపక్ష సమావేశం, పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి

మొదటిపేజీ తరువాయి..

మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు."ప్రధాని అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ, సీజ్ ఫైర్‌పై అమెరికా ప్రకటన, తదితర విషయాల గురించి చర్చించడం కోసం పార్లమెంటు ప్రత్యేక సెషన్ నిర్వహించాలి. భారత్, పాక్ మధ్య చర్చలు తటస్థ ప్రదేశంలో జరగాలని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. ఇది అనేక అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. శిమ్లా ఒప్పందాన్ని విరమించుకున్నామా? థర్డ్ పార్టీ మధ్యవర్తిత్వానికి అవకాశం ఇచ్చామా?. భారత్, పాక్ మధ్య దౌత్య మార్గాలు తిరిగి ప్రారంభమవుతాయా?" అని కేంద్ర ప్రభుత్వంపై ఎక్స్ పోస్టులో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రశ్నలు సంధించారు. 1981లో భారతదేశానికి ఐఎంఎఫ్ 5.8 బిలియన్



డాలర్ల రుణాన్ని ఆమోదించిందని జైరాం రమేశ్ తెలిపారు. అప్పుడు అమెరికా ఈ లోన్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిందని, ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశానికి దూరంగా ఉందన్నారు. కానీ భారత్ చమురు ధరల పెరుగుదలను ఎదుర్కోవడానికి ఈ రుణం అవసరమని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఎంఎఫ్ ను ఒప్పించగలిగారని గుర్తు చేసుకున్నారు.భారత్, పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై బీజేపీ స్పందించింది. ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించింది. దౌత్యపరంగా పాక్‌ను ఒంటరి చేశారని వ్యాఖ్యానించింది. భారత్ ది వ్యూహాత్మక సంయమనం కాదని, వ్యూహాత్మక ఆధిపత్యమని కొనియాడింది. పాకిస్థాన్ లోని ఉగ్రవాదంపై భారత్ పోరాటం ఇంకా ముగియలేదని పేర్కొంది."భారీ నష్టాలను చవిచూసిన తర్వాత పాకిస్థాన్ చర్చల కోసం భారత్‌ను విజ్ఞప్తి చేసింది. కేవలం 72 గంటల్లోనే మోదీ నిర్ణయాత్మక నాయకత్వంలో పాకిస్థాన్‌ను ఒంటరి చేసింది. లాహోర్ నుంచి రావల్పిండి వరకు ఉన్న జేషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్రసంస్థల ప్రధాన కార్యాలయాలను నేలమట్టం చేసింది. పాక్ భూభాగంలోని ఒక్క అంగుళం కూడా భారత్‌కు అతీతం కాదని స్పష్టమైన సందేశం పంపారు. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసి పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొట్టారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, యూఎస్-తాలిబాన్ ఘర్షణల వరకు వ్యూహాత్మక లక్ష్యాలను సాధించడంలో విఫలమయ్యాయి. కానీ మోదీ నేతృత్వంలోని భారత్ చాణక్య నీతి ప్రదర్శించింది" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

జిల్లాకు చెందిన పల్లా భరత్‌చంద్రకు ఫస్ట్ ర్యాంకు, నంద్యాల జిల్లా వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన సూర్యకార్తీక్ మూడో ర్యాంకు సాధించారు.హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన ఎం లక్ష్మీభార్గవ్‌కు 4వ ర్యాంకు, మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (హైదరాబాద్)కు 5వ ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (హైదరాబాద్) 6వ ర్యాంకు, రష్మిత్ బండారి (హైదరాబాద్) 7వ ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు 8వ ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు 9 ర్యాంక్, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు 10వ ర్యాంకు వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మొత్తం 87.82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 86762 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వీరిలో 81198 మంది పరీక్షకు హాజరుకాగా, 71309 మంది ఉత్తీర్ణత సాధించారు. మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో టాప్ ర్యాంకర్‌గా నిలిచారు. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్యకు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు 3వ ర్యాంకు, సాయినాథ్ (వనపర్తి జిల్లా కొత్తకోట)కు 4వ ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి 5వ ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు 6వ ర్యాంకు, అఖిరా



నందన్‌రెడ్డి (నిజాంపేట)కు 7వ ర్యాంకు, భానుప్రకాష్ రెడ్డి (సరూర్‌నగర్)కి 8వ ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు 9వ ర్యాంకు, అద్దుల శశికరణ్ రెడ్డి (బాలాపూర్)కి 10వ ర్యాంకు సాధించారు.

# ఎంసెట్ 2025 ఫలితాలలో "అల్ఫోర్స్" చారిత్రత్మక విజయం

కరీంనగర్ బ్యూరో, మే 11, (ప్రజాజ్యోతి)
ఆదివారం ప్రకటించబడిన ఎంసెట్- 2025 ఇంజనీరింగ్, అగ్రికల్చర్,ఫార్మసి ఫలితాలలో మా




"అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడరు .బి. వర్షిత్ 203 అదిబా పిర్థోజ్ 206, యమ్. ప్రణీత్ 250, కె. మనోజ్ కుమార్ 286, బి.శ్రీనిత్య 296, జి.కౌషల్ ప్రియ 339, జి.రిషత 438, జె. అనుష447, కె. అర్చన 485, ఎం డి.అబ్దుల్ జిషాన్ 551, సి.హెచ్. శ్రీనిధి 567, కె. వీరేంద్ర ప్రసాద్ 572, యమ్. రోహిత్ రెడ్డి 606, అబుఉమేర్ 614, హాస్నమహవిష్ 639, పి. శ్రీనిత్యరెడ్డి 704, కె.శ్రీరామ్ చరణ్ 732, కె. హాసిని 735, రాంసకోరిన్ 738 డి. సుమగ్ణయ 752, ఎల్. శరణ్య 762, జి. సింధు 763, బి.అభిజ్ఞ 801, జె. వామిక 807, వి. అక్షయ్ 831, డి.హరిశంకర్ 838, బి.భువనకృతి 839, ఏ.శశిప్రితమ్ 853, కె.సాయిశ్రేయాన్స్ రెడ్డి 908, వి.







హృషికేష్ 920, మహ్మద్ సఫ్రోజ్ 927, కె.గాయత్రి 992, ఏ. శ్రీ నిజరెడ్డి 997 వ ర్యాంకు సాధించారన్నారు.33 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 72 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 105 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 192 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేయుచున్నాను. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాధించడం"అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నామన్నారు. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటి (మెయిన్) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించింది. 461 మంది విద్యార్థులు ఐఐటి (అడ్వాన్స్) కు అర్హత సాధించడం "అల్ఫోర్స్" మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుందన్నారు.రాబోయే ఐఐటి (అడ్వాన్స్) నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. ఎంసెట్-2025 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా "అల్ఫోర్స్" చిన్నారులను వారి తల్లిదండ్రులను నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నానని, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నామన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967